# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

బుధవారం, అక్టోబర్ 4, 2023,

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## తెలంగాణలో త్వరలో ఎన్నికల నగారా.. ఈ నెల 6 లేదా 7న షెడ్యూల్ రిలీజ్..?

తెలంగాణలో త్వరలో ఎన్నికలకు నగారా మోగనుంది. మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు రాష్ట్ర పర్యటనకు వచ్చారు. 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ ఎన్నికల సన్నద్ధతమై రాష్ట్ర అధికారులతో సమీక్షించనున్నారు. దీంతో ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. 5వ తేదీ తర్వాత ఏ క్షణమైనా రావొచ్చని అంటున్నారు. 5వ తేదీ సాయంత్రం రాష్ట్ర పర్యటనకు వచ్చిన అధికారులు ఢిల్లీ వెళ్లిన తర్వాత సీఈసీకి ఒక రిపోర్ట్ ఇవ్వనున్నారు. తెలంగాణకు ఎన్నికలకు జరుగుతున్న ఏర్పాట్లపై నివేదిక సమర్పించనున్నారు. దీంతో 6 లేదా 7న ఎన్నికల షెడ్యూల్ రావొచ్చని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గత ఎన్నికల సమయంలో కూడా అక్టోబర్‌లో ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. దీంతో ఈసారి కూడా అక్టోబర్‌లో వెలువడే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దీంతో పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి.

# స్వీయ తప్పిదంతో.. గ్రాఫ్ తగ్గించుకున్న బీజేపీ!

*రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకు వివిధ రకాలైన కారణాలపై ఆధారపడి ఉంటుంది. దేశంలోని ఉత్తరాది ప్రాంతంలో 'హిందుత్వ' ఎజండా అక్కడ ప్రముఖమైన నినాదం. అదే దక్షిణాది రాష్ట్రాలకు వచ్చేసరికి ఓటు బ్యాంకు కులాలు, జాతుల మధ్య విభజించబడి ఉంటుందని జాతీయ పార్టీలు గుర్తించాలి. ఉత్తరాది రాష్ట్రాలలో అత్యధిక రాష్ట్రాల్లో అధికారంలోనున్న బీజేపీ... దక్షిణాది ప్రాంతంలోని ఓటర్ల నాడిని పట్టుకోలేకపోతుంది. మొన్నటివరకు దక్షిణాది ప్రాంతంలోని కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అక్కడ కూడా ఉత్తరాది ఎజెండాతో అధికారాన్ని చేజార్చుకుంది. దీంతో ఎలాగైనా దక్షిణాదిన పాగా వేయాలని తహతహలాడుతున్న బీజేపీకి అందివచ్చిన అవకాశంగా, రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సదవకాశంగా మార్చుకోవాలి. నాలుగైదు నెలల్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలను జారవిడుచుకోకుండా, రాష్ట్రంలో పాగా వేయాలని, దీనికోసం వ్యూహ ప్రతివ్యూహాలను పన్నుతూ, ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ, అధికారమే పరమావధిగా కష్టపడి విజయం సాధించి దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఇంకా పట్టుకోల్పోలేదనే సంకేతాన్ని పంపడంతో పాటు, వచ్చే పార్లమెంటు ఎన్నికలలో దక్షిణాది రాష్ట్రాల నుండి ఎక్కువ ఎంపీ సీట్లు సాధించుకోవాలని వ్యూహరచన చేస్తుంది బీజేపీ కేంద్ర నాయకత్వం. ఇందులో భాగంగా ఎలాంటి ఎజెండాను తయారు చేయాలి, ప్రజల్లోకి ఏయే అంశాలు తీసుకువెళ్ళాలి అనే అంశంపై అమిత్ షా టీం దీర్ఘంగా ఆలోచిస్తున్నట్టు తెలుస్తోంది.*



**రెండు నుండి మూడో స్థానానికి..:** నిజానికి తెలంగాణ పునర్విభజన బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడానికి సుష్మా స్వరాజ్ ఎంతో శ్రమ పడ్డారనేది వాస్తవ సత్యం. దానిని తెలంగాణ సమాజం కూడా గుర్తించింది. నాటి కృషిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు వినియోగించుకోలేకపోయాయి. ఎందుకంటే నాడు తెలంగాణ తెచ్చింది కేవలం కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ అని ప్రజలు నమ్మారు. అందుకే కేసీఆర్‌కు రెండుసార్లు పట్టం కట్టారు తెలంగాణ ప్రజలు. నాడు రాష్ట్ర అవతరణ కోసం బీజేపీ చేసిన కృషిని నాటి రాష్ట్ర బీజేపీ రథసారధులు గ్రామస్థాయి వరకు తెలంగాణ అంశాన్నీ తీసుకువెళ్ళకపోయారు. కేవలం హిందూత్వ వాదం మీదనే బీజేపీ పునాదులు నిర్మిద్దామని బావించిన ఆ పార్టీ సారథుల ఆలోచన తెలంగాణలో అమలు కాలేకపోయింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా వారు సామాన్యుడి చెంతకు చేర్చలేకపోయారు. అది గమనించిన కేంద్ర నాయకత్వం రాష్ట్ర సారధిని మార్చి ఆ స్థానంలో బండి సంజయ్‌కు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది.

బండిని రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించాక ఊహించని విధంగా క్షేత్రస్థాయిలో బీజేపీ పుంజుకుంది. పార్టీ పట్ల ఆదరాభిమానాలు పెరిగి పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పైకి పోయింది. సంజయ్ బీజేపీ సంకల్ప సభల పేరుతో గ్రామీణ స్థాయి కార్యకర్తల వరకు వెళ్ళగలిగాడు. కేంద్ర ప్రభుత్వ విజయాలను తెలంగాణ భాష, యాసలను ఉపయోగించి సామాన్య కార్యకర్తలను కదిలించగలిగాడు. అప్పటికే నాలుగు ఎంపీ స్థానాలు గెలుచుకున్న బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే విజయంతో రాష్ట్రంలో విజయఢంకా మోగించింది. ఆ తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా అధికార పార్టీకి చెమటలు పట్టించి మెజార్టీకి చేరుకోగలిగింది. తెలంగాణ సమాజంలో తన ఓటు బ్యాంకును పెంచుకోవడంలో బీజేపీ గ్రాఫ్ పెంచడంలో బండి సంజయ్ ముఖ్య భూమిక పోషించాడు. ఒకానొక సందర్భంలో అధికార పక్షానికి ప్రధాన విపక్షం కాంగ్రెస్ కాదు బీజేపీ మాత్రమే అనే స్థాయికి పార్టీని తీసుకొని రావడం జరిగింది. ఆ ఊపుని చూసే అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం నుండి బహిష్కరణకు గురై, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఈటల రాజేందర్ కూడా బీజేపీ వైపు మొగ్గు చూపడానికి కారణం అయ్యింది. ఆ సమయంలో ఈటెల, సంజయ్ జోడెడ్లలా పనిచేస్తే, తెలంగాణలో అధికారం ఖాయమనే ఆశ కార్యకర్తల్లో వచ్చింది. ఇలాంటి సందర్భంలో రాష్ట్ర అధ్యక్షుడిని మార్చడం చాలామందికి మింగుడు పడని అంశం పైగా బీఆర్ఎస్‌తో సన్నిహితంగా మెలుగుతారనే పేరున్న కిషన్ రెడ్డికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంతో పార్టీలోని కార్యకర్తలు నైరాశ్యంలోకి వెళ్ళారు. ఆ వెంటనే కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓటమి వంటి కారణాలతో అప్పటివరకు రాష్ట్రంలో అమాంతంగా పెరిగిన బీజేపీ గ్రాఫ్ రెండో స్థానం నుండి మూడో స్థానానికి పడిపోయిందనే అభిప్రాయం సామాన్య కార్యకర్తలలో ఉంది.

**ఆ సంప్రదాయానికి ముగింపు పలికి..**

ఇలా బీజేపీ చేసిన తప్పిదానికి ఆ పార్టీకి లాభం కంటే ఎక్కువ నష్టాన్నే మిగిల్చింది. ఇదే సమయంలో కర్ణాటక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఊపుమీదున్న కాంగ్రెస్ నాయకత్వం, విపక్షాలపై విరుచుకుపడడం, దూకుడు స్వభావాన్ని పెంచడం, కలిమి గల నాయకులందరూ ఐక్యంగా మెలగడం రాష్ట్రంలోని కాంగ్రెస్ గ్రాఫ్‌ను ఒక్కసారిగా పెంచింది. ఇలా అనేక తప్పిదాలతో స్వయంకృతాపరాధంతో వెనుకబడ్డ బీజేపీ, తెలంగాణలో అధికారంలోకి రావాలంటే ఉమ్మడి ఆంధ్రలోనూ, ఇప్పటి తెలంగాణలో ఏ పార్టీ కూడా ఇప్పటివరకు చేయని సాహస కార్యం బీజేపీ చేయాలి. అది తెలంగాణ ఉద్యమ పోరాటంలో ఎన్నో త్యాగాలు చేసి అమరత్వాలను ముద్దాడిన బహుజన బిడ్డలైన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయించడం ఒకటైతే, అగ్రవర్ణ పాలక పార్టీలుగా భావిస్తున్న కాంగ్రెస్, టీఆర్ఎస్‌లను దెబ్బతీయడానికి, జనాభా దామాషా ప్రకారం అత్యధిక జనాభా కలిగిన బీసీలకు ముఖ్యమంత్రి పదవి అదేవిధంగా సామాజికంగా వెనుకబాటుకు గురైన ఎస్సీ, ఎస్టీలకు చెరొక ఉప ముఖ్యమంత్రి పదవి అనే నూతన ఫార్ములాను అనుసరిస్తే అధికారంలోకి రావడం ఖాయమని చెప్పవచ్చు. అయితే బీజేపీ పార్టీ అధినాయకత్వం ఇంతకుముందు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పటికీ కూడా సీఎం అభ్యర్థిని ముందు ప్రకటించదు, కానీ ఆ సాంప్రదాయానికి తెరదించి తెలంగాణ రాష్ట్రంలో ఒక బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ముందే ప్రకటించినట్లయితే.. తెలంగాణ ప్రజల్లో ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ఓటు బ్యాంకు బీజేపీ పార్టీకి మళ్ళే అవకాశం ఉంది.

ఇటీవల నిర్వహించిన ఒక సర్వే సైతం రాబోవు ఎన్నికల్లో పార్టీ ఏదైనా ఒక బీసీని సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తే ఆ పార్టీకీ 10% నుంచి 11% వరకు ఎక్కువగా ఓట్లు ఎక్కువగా వస్తాయని వెల్లడించింది. రాష్ట్ర బీజేపీలో బీసీ నాయకత్వానికి కొదవేమీ లేదు, తెలంగాణాలో బీజేపీ పార్టీని చాలా చోట్ల విజయతీరాలకు చేర్చి పటిష్టంగా పార్టీని నిలిపినటువంటి బండి సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు లక్ష్మణ్, ఉద్యమ సమయంలో ఎంతో పేరు గాంచినటువంటి

ఈటెల రాజేందర్ తెలంగాణ బీజేపీలో చెప్పుకోదగిన నాయకులు! బీజేపీలో ఇప్పటివరకు ఉన్న సీఎంను ముందు ప్రకటించకపోవడం అనే సంప్రదాయానికి తెరదించి ఒక బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ముందే ప్రకటించినట్లయితే, బడుగు బలహీన వర్గాల ఓటు బ్యాంకు బీజేపీ పార్టీకి మళ్ళే అవకాశం ఉంది.

## టీ-కాంగ్రెస్ ఆశావహులు కొత్త రాగం.. 40 నియోజకవర్గాల్లో రీ సర్వే..?



**తెలంగాణ బ్యూరో:** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక మరింత జాప్యం కానున్నది. పార్టీ నిర్వహించిన సర్వేలపై సందేహాలున్నాయని పలువురు ఆశావహులు హైకమాండ్‌కు ఫిర్యాదు చేశారు. ఎక్కువ మంది పోటీ చేసే నియోజకవర్గాల నుంచి ఇలాంటి కంప్లైట్స్ వస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 35 నుంచి 40 నియోజకవర్గాల్లో రీ సర్వే చేయాలని హైకమాండ్‌ను కోరారు. దీంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హొటల్‌లో థాక్రే, పీసీసీ చీఫ్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కలు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కాంగ్రెస్ స్ట్రాటజిస్టు సునీల్ కనుగోలు కూడా ఈ మీటింగ్‌లో పాల్గొనడం గమనార్హం. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ నెల 8 లోపు మరోసారి ఫిర్యాదులు వస్తున్న నియోజకవర్గాల్లో రీ సర్వే చేయాలని థాక్రే సునీల్‌కు సూచించారు. ఆ నివేదికను వెంటనే సెంట్రల్ ఎలక్షన్ కమిటీకి సూచించనున్నారు. ఇక పార్టీ వర్గాల సమాచారం మేరకు ప్రస్తుతానికి 62 నియోజకవర్గాలపై ఢిల్లీ, రాష్ట్ర పార్టీలో అభ్యర్థుల ఎంపికలో ఏకాభిప్రాయం కుదరగా.. రీ సర్వే తర్వాత మరో 40 సెగ్మెంట్లు ఫైనల్ కానున్నాయి. అయితే ఈ నెల 8న ఢిల్లీలో జరిగే స్క్రీనింగ్ కమిటీ మీటింగ్ తర్వాత కాంగ్రెస్ ఫస్ట్ లిస్టు రిలీజ్ కానున్నది.



# ఎన్డీయే.. మునిగే నావ

### అందులో చేరడానికి మేం పిచ్చోళ్లమా?

**ప్రధాని మోదీ పచ్చి అబద్ధాలకోరు.. ఏ రాష్ట్రానికెళ్లినా...**
**అక్కడి సీఎంలను అవినీతిపరులనడం ఆయనకు అలవాటే.. విరుచుకుపడిన మంత్రి కేటీఆర్**
**తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేరని ఎద్దేవా**

**హైదరాబాద్:** "ప్రధానమంత్రి నరేంద్రమోదీ పచ్చి అబద్ధాలకోరు. ప్రధాని హెూదాలో ఉన్న వ్యక్తి ఇన్ని అబద్ధాలు చెప్పడం దురదృష్టకరం. ఎన్‌డీఏ మునిగిపోతున్న నావ. అందులో చేరడానికి మేము పిచ్చోళ్లమా? ఏ రాష్ట్రానికి వెళ్తే... అక్కడి ముఖ్యమంత్రి అవినీతిపరుడని ఆరోపించడం మోదీకి అలవాటైంది. పశ్చిమబెంగాల్‌కు వెళ్తే మమతా బెనర్జీని, ఒడిశాకు వెళ్తే నవీన్ పట్నాయక్‌ను, మేఘాలయ వెళ్తే సంగ్మాపైన అసత్య ఆరోపణలు చేస్తుంటారు. కర్ణాటకలో కాంగ్రెస్‌కు భారాస డబ్బులిచ్చిందని ఆరోపిస్తారు. మరి కేంద్రంలోని ఐటీ, ఈడీ విభాగాలు నిద్రపోతున్నాయా? ప్రజలను - 2వ పేజీలో

# కేసీఆర్‌ను తిరస్కరించాం

- ఎన్డీయేలో చేరతానంటే మేం ఒప్పుకోలేదు
- జీహెచ్ఎంసీలో మా మద్దతు అడిగితే కుదరదన్నాను..
- కేటీఆర్‌ను సీఎం చేస్తామని.. ఆశీర్వదించమని కోరారు
- కాదన్నందుకే కేసీఆర్‌లో మార్పు
- అవినీతిపరులు నా పక్కన కూర్చోలేరు
- కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారాస సొమ్ము
- ఇందూరు జనగర్జన సభలో ప్రధాని మోదీ ఆరోపణలు
- భారాస ఓటమి ఖాయమని వ్యాఖ్య
- భాజపాను ఆశీర్వదించాలని వినతి
- ఎన్టీపీసీ పవర్‌ప్లాంటు జాతికి అంకితం
- సిద్దిపేట- సికింద్రాబాద్ రైలుకు పచ్చజెండా

*దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ జరగనుంది. పాతికేళ్లకోసారి ఈ ప్రక్రియను న్యాయవ్యవస్థ ఆధ్వర్యంలో చేపడతారు. దక్షిణాదిలో జనాభా తక్కువని, ఎంపీ సీట్లు తగ్గిపోతాయంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. ఉత్తరాదిలో జనాభా ఎక్కువని.. అక్కడ సీట్లు పెరుగుతాయని అంటోంది. దక్షిణ భారతం ఈ అసత్య ప్రచారాన్ని స్వీకరిస్తుందా? కాంగ్రెస్‌ను క్షమిస్తుందా? అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్నా.. దక్షిణ భారతదేశానికి అన్యాయం చేయాలని ఎందుకు ఆటలు ఆడుతున్నారు? -ప్రధాని మోదీ*



నిజామాబాద్: ఎన్డీయేలో చేరేందుకు గతంలో తెలంగాణ సీఎం కేసీఆర్ చేసిన ప్రయత్నాలను తాను అంగీకరించలేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. కేసీఆర్ తన కుమారుడు కేటీఆర్‌ను ముఖ్యమంత్రిగా చేస్తానని.. ఆశీర్వదించమని కోరగా తాను తిరస్కరించానని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత మేయర్ ఎన్నికల్లో భాజపా మద్దతు కోరగా.. తాము అంగీకరించలేదని, అప్పటి నుంచే కేసీఆర్ వైఖరి పూర్తిగా మారిపోయిందని ప్రధాని విమర్శించారు. నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాల మైదానంలో మంగళవారం జరిగిన 'ఇందూరు జనగర్జన' బహిరంగసభలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. 'జీహెచ్ఎంసీ ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ తన పరివారంతో కలసి ప్రధానినైన నాకు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వచ్చేవారు. పెద్ద పెద్ద పూలమాలలు తీసుకువచ్చి సన్మానం చేసేవారు. కానీ అకస్మాత్తుగా ఏం జరిగింది? అన్నీ ఆగిపోయాయి. హఠాత్తుగా కేసీఆర్‌కు ఇంత కోపం ఎందుకు వచ్చింది? ఎందుకో మీరు వినాలి.... ఇంతకుముందెన్నడూ చెప్పని రహస్యాన్ని ఇప్పుడు మీతో పంచుకుంటున్నాను. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భాజపా 48 సీట్లు గెలిచింది. ఎవరికీ పూర్తి ఆధిక్యం రాలేదు. అందుకే మా మద్దతు కోసం ఆయన దిల్లీ వచ్చి నన్ను కలిశారు. పెద్ద శాలువా తెచ్చి సత్కరించారు. నాపై ఎంతో ప్రేమ ఒలకబోశారు. కేసీఆర్ గతంలో - మిగతా 2వ పేజీలో

## ఓ వ్యక్తి బ్యాంకు ఖాతాలో రూ.14 లక్షలు మాయం

### నకిలీ ఎఫ్‌డీ పత్రంతో మరో మహిళ నుంచి రూ.4 లక్షలు స్వాహా.. బాధితుల ఆందోళనతో ఆలస్యంగా వెలుగులోకి



**అచ్చంపేట న్యూటౌన్:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎస్బీఐలో ఓ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించారు. ఖాతాదారుడి సొమ్మును.. సొంత ఖాతాకు బదిలీ చేసుకున్నాడు. మరో బాధితురాలికి నకిలీ ఎఫ్‌డీ పత్రం ఇచ్చి మోసగించాడు. బాధితులు అందోళనకు దిగడంతో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం..ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామానికి చెందిన వినోద్‌కుమార్‌కు అచ్చంపేట పట్టణంలోని స్టేట్ బ్యాంకు శాఖలో ఖాతా ఉంది. అందులో రూ.14.73 లక్షలు ఉన్నాయి. సెప్టెంబరు 29న ఖాతాదారు బ్యాంకుకు వెళ్లి రూ.లక్ష - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, అక్టోబర్ 4, 2023,

## 5 శాతం ఐఆర్‌పై పునరాలోచించాలి

### మంత్రి హరీశ్‌రావుకు టీఎన్జీఓ సంఘం వినతి



**హైదరాబాద్:** పీఆర్‌సీని నియమించినందుకు ఉద్యోగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపిన టీఎన్జీఓ నేతలు..అయిదు శాతం మధ్యంతర భృతి విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ తదితరులు మంగళవారం ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, నూతన ఆరోగ్య పథకం అమలుకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరగా వాటిని వెంటనే అమలు చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు.

**ఐఆర్ పెంపునకు కృషి చేయండి**

ఐఆర్‌ను పెంచేందుకు ప్రభుత్వం పునరాలోచించాలని, అందుకు కృషి చేయాలని టీజీఓ జిల్లా అధ్యక్షులు పలువురు మంగళవారం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి.మమతను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఐఆర్‌ను 10 శాతానికి పెంచాలని, ఈహెచ్‌ఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను విడుదల చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.సత్యనారాయణ, హైదరాబాద్, నగర శాఖ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కృష్ణయాదవ్, జి.వెంకటేశ్వర్లు, జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

## అది పచ్చి నిజం.. మోదీ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి రియాక్షన్



**హైదరాబాద్:** ఎన్డీయేలో చేరతానని తనను కలిసి కేసీఆర్ చెప్పినట్లు నిజామాబాద్ బహిరంగ సభలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి. మోదీ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతుండగా.. కాంగ్రెస్ నేతలు కూడా స్పందిస్తున్నారు. మోదీ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. మోదీ, కేసీఆర్ చీకటి మిత్రులని ఇప్పుడు అర్థమైపోయిందని, వారిద్దరిది ఫెవికల్ బంధమని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని తాము మొదటి నుంచి చెబుతున్నామని, అదే ఇప్పుడు నిజమైందని తెలిపారు. ఇప్పటికీ మోదీ, కేసీఆర్ చీకటి మిత్రులు అనేది పచ్చి నిజమని, మోదీ ఆశీస్సులతోనే కేటీఆర్‌ను సీఎం చేయాలనుకున్నది నిజమని రేవంత్ తెలిపారు. ఎన్డీయేలో కేసీఆర్ చేరాలనుకున్నది వాస్తవమేనని వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్‌కు ఊహించని షాక్.. పోరుబాటకు సిద్ధమైన పార్టీ అనుబంధం విభాగం..!




ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న అధికార బీఆర్ఎస్ పార్టీలో అనుబంధ విద్యార్థి సంఘాల నేతలు గళమెత్తడం హాట్ టాపిక్ గా మారింది. అధినేత కేసీఆర్, మంత్రి కేటీఆర్‌పై పోరుబాట పట్టడం చర్చనీయాశంగా మారింది. తెలంగాణ పోరాటంలో ముందుండి త్యాగాలు చేసిన కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నేతలకు కేసీఆర్ ప్రభుత్వం మొండి చేయి చూపుతోందని.. టికెట్లు, నామినేటెడ్ పోస్టుల్లో ఓయూ ఉద్యమకారులకు కల్పించిన అవకాశం కేయూ ఉద్యమకారులకు ఇవ్వడం లేదని కాకతీయ విద్యార్థి ఉద్యమకారులు ఫైర్ అయ్యారు. మంగళవారం హన్మకొండలోని హరిత హోటల్‌లో వీరంతా సమావేశమై పార్టీ పెద్దల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఉద్యమంతో సంబంధం లేని వాళ్లకే ప్రభుత్వం పట్టం కడుతోందని.. ఇన్నాళ్లు ఓపిక పట్టి స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, ప్రజాప్రతినిధులకు సహకరిస్తున్నా తమకు అన్యాయమే జరుగుతోందని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థి సంఘాలతో ఉద్యమాలకు శ్రీకారం చుట్టిన మమ్మల్ని ప్రభుత్వం, పార్టీ పట్టించుకోవడం లేదంటూ గత కొంతకాలంగా కేయూ విద్యార్థి ఉద్యమకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి భేటీ అయి తమ విషయంలో కేసీఆర్, కేటీఆర్ న్యాయం చేయకుంటే నవంబర్‌లో పోరుబాట పడతామని డెడ్ లైన్ విధించారు. ఈ సందర్భంగా బహిరంగ సభను సైతం ఏర్పాటు చేస్తామని హెచ్చరించారు.

## అభ్యర్థులను ప్రకటించిన బీఎస్పీ.. ఉమ్మడి నల్లగొండ క్యాండిడేట్లు వీరే



**నలగొండ బ్యూరో:** రానున్న సాధారణ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ తరపున ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోటీ చేసే అభ్యర్థుల మొదటి జాబితాను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రకటించారు. అందులో వట్టి జానయ్య యాదవ్ (సూర్యపేట), పిల్లుట్ల శ్రీనివాస్( కోదాడ), మేడి ప్రియదర్శిని (నకిరేకల్), మూడవత్ వెంకటేష్ చౌహాన్ (దేవరకొండ) ఎంపిక చేశారు. గత ఎన్నికల కంటే మెరుగ్గానే ఈసారి జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఎస్పీ ప్రభావాన్ని చూపే అవకాశాలు ఉన్నాయని జిల్లాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులు, యువత పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని తెలుస్తోంది. బీఎస్పీ అభ్యర్థి విజయం సాధించకపోయినా గెలుపు ఓటములపై అత్యంత ప్రభావం చూపనట్లు తెలుస్తోంది.



# కేసీఆర్‌ను తిరస్కరించాం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నడూ అంత ప్రేమ చూపలేదు. అది ఆయన వ్యక్తిత్వంలోనే లేదు. మీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందంటూ నన్ను పొగిడారు. తమ పార్టీని ఎన్డీయేలో భాగస్వామిగా చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మమ్మల్ని ఎన్డీయేలో చేర్చుకోండి అని అడిగారు. తర్వాత జీహెచ్ఎంసీలో మద్దతివ్వాలని కోరారు. కానీ నేను ఒప్పుకోలేదు. విపక్షంలోనైనా కూర్చుంటాం కానీ, మద్దతు ఇవ్వబోమని తెగేసి చెప్పాను. తెలంగాణ పాలనా పగ్గాలు కేటీఆర్‌కు ఇస్తానని, ఆయన్ను ఆశీర్వదించాలని కేసీఆర్ కోరారు. అప్పుడు నేను.. మీరేమైనా మహారాజులా అని ప్రశ్నించాను. ఇది రాజరికం కాదని కేసీఆర్‌కు గట్టిగా చెప్పా. ప్రజలు ఆశీర్వదించిన వారే పాలకులవుతారని, భారాసతో పొత్తు పెట్టుకోబోమని తేల్చి చెప్పాను. తెలంగాణ ప్రజలకు ద్రోహం చెయ్యబోనని స్పష్టం చేశాను. ఆ రోజు నుంచి నా కళ్లల్లోకి చూడటానికి కూడా కేసీఆర్ భయపడుతున్నారు' అంటూ ప్రధాని మోదీ విమర్శించారు. అవినీతిపరులు తన పక్కన కూర్చునేందుకు భయపడతారని అన్నారు.

**భారాస దోపిడీని బయటపెడతాం**

'తెటలంగాణలో భారాస ఓటమి ఖాయమైంది. రాష్ట్ర ప్రజలకు సేవచేసే అవకాశం భాజపాకు ఇవ్వాలి. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం. భారాస, కాంగ్రెస్ తప్పుడు వాగ్దానాలతో చిన్న చిన్న ఆశలు చూపి.. అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నాయి. తెలంగాణలో మరో అయిదేళ్ల దోపిడీకి సిద్ధమవుతున్నారు. కుటుంబ పాలనకు మరో అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరుతున్నా. భాజపాను గెలిపించండి.. పార్టీని ప్రజల పాదాల దగ్గర ఉంచుతాం. కాంగ్రెస్ పార్టీని దేశమంతా తిరస్కరించింది. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం రాగానే.. భారాస పాపాలను ప్రజల ముందుంచుతాం. వాళ్లు ఎలా దోపిడీ చేశారో స్పష్టంగా ప్రజలకు వివరిస్తాం. తెలంగాణ ప్రజల సంపదను ఓ కుటుంబం దోచుకుంటోంది. ప్రజాస్వామ్యాన్ని కుటుంబస్వామ్యంగా, లూటీ స్వామ్యంగా మార్చేశారు. కేసీఆర్, ఆయన కుమారుడు, కుమార్తె, అల్లుడు మాత్రమే ధనికులయ్యారు. దోపిడీయే వాళ్లమంత్రం. ఎంతోమంది ఉద్యమకారులు, యువత బలిదానాలతో తెలంగాణ కల నెరవేరింది. కానీ వారి ఆకాంక్షలు నెరవేరడంలేదు. లక్షల కుటుంబాల కలలను భారాస నిర్వీర్యం చేసింది. కుటుంబ పాలనలో యువతకు న్యాయం జరగదు. భారాస ఇచ్చిన హామీలను అమలు చేయలేదు.

**మందిరాలపై ప్రభుత్వ పెత్తనమేంటి?**

తెలంగాణ ప్రజల అభ్యున్నతే భాజపా లక్ష్యం. రాష్ట్రంలో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. కొత్త రైల్వేలైన్లు నిర్మిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా చేయగలిగిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం. నిజామాబాద్ రైతుల ఆకాంక్షను నెరవేరుస్తూ కేంద్ర ప్రభుత్వం పసుపుబోర్డును ఏర్పాటు చేస్తోంది. గిరిజన విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పుతున్నాం. తెలంగాణ ప్రజలకు ఈ రోజు రూ.8000 కోట్ల ప్రయోజనాలు కలిగించే అదృష్టం కలిగింది. ఎన్టీపీసీ ఆధునిక పవర్‌ప్లాంటులో ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌లో అత్యధికం తెలంగాణకే వస్తుంది. మరో యూనిట్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తాం. 2016లో ఈ ప్లాంటుకు శంకుస్థాపన చేసింది నేనే. ఇప్పుడు ప్రారంభించిందీ నేనే. మోదీ అంటే చెప్పింది చేస్తాడనేందుకు ఇది నిదర్శనం. హిందూ మందిరాలపై ప్రభుత్వం పెత్తనం చేస్తోంది. వాటి ఆస్తులను ప్రభుత్వం తీసుకుంటోంది. హిందూ మందిరాలను నడిపించుకునే హక్కు వారికి ఇవ్వరా? కానీ మైనార్టీ ప్రార్థనా స్థలాలకు సంబంధించిన అక్రమాలపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?

**మహిళాబిల్లును అడ్డుకునేందుకు కుట్ర చేశారు**

ఇటీవలే మహిళా రిజర్వేషన్ల బిల్లును ఆమోదించుకున్నాం. దీనికి మద్దతిస్తున్నామని అంటూనే పార్టీలు తెరవెనుక అడ్డుకునేందుకు కుట్రలు చేశాయి. గత్యంతరం లేకే మద్దతు తెలిపాయి. భవిష్యత్తులో చట్టసభల్లో మరింత మహిళాశక్తిని మనం చూడబోతున్నాం. సభకు మహిళలు భారీ సంఖ్యలో రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. తెలంగాణ ప్రజల్లో ఎంతో శక్తిసామర్థ్యాలు, అపారమైన జ్ఞాన సంపద ఉన్నాయి. ప్రపంచానికి కొవిడ్ వ్యాక్సిన్ అందించిన ఘనత కూడా తెలంగాణదే. దేశంలో జిల్లాకో ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తాం. నిజామాబాద్ జిల్లాలో పసుపును ప్రమోట్ చేస్తాం. కొవిడ్ సమయంలో ప్రపంచానికి నిజామాబాద్ పసుపు చేరింది. తెలంగాణ తల్లులు ప్రపంచానికి పసుపును పంపారు. దేశాన్ని పేదరికం నుంచి బయటకు తేవాలన్నదే నా కల. కేంద్ర ప్రభుత్వం దేశంలో లక్షల మంది యువకులకు ఉద్యోగాలిస్తోంది. తెలంగాణలో కూడా ఇచ్చింది. ఎంతో పారదర్శకంగా ఒక రూపాయి కూడా లంచానికి అవకాశం లేకుండా ఉద్యోగాలిస్తున్నాం. పేదలు, యువత, మహిళలు, రైతులు తెలంగాణలో భాజపాను ఓట్ల రూపంలో ఆశీర్వదించాలి. భాజపా శ్రేణులు కమలం గుర్తును ప్రతి ఇంటికీ, ప్రతి మనిషికీ చేరువ చేయాలి' అని ప్రధాని మోదీ కోరారు.

**అభివృద్ధి పనులకు శ్రీకారం**

మోదీ తొలుత రూ.8,300 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సికింద్రాబాద్-సిద్దిపేటకు తొలి రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సభలో ప్రధాని మాట్లాడుతూ తెలంగాణ ఇంధన అవసరాలను తీర్చేందుకు కేంద్రం తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. రామగుండంలో రూ. 6 వేల కోట్లతో నిర్మించిన 800 మెగావాట్ల ఎన్టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో వివిధ చోట్ల నిర్మించనున్న 20 క్రిటికల్ కేర్ బ్లాక్స్‌కు ఆయన శంకుస్థాపన చేశారు. ధర్మాబాద్ – మనోహరాబాద్, మహబూబ్‌నగర్–కర్నూలు రైల్వే విద్యుదీకరణ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు బండి సంజయ్, లక్ష్మణ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపురావు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌తో భారాస తెరవెనుక కూటమి కట్టింది. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారాస రహస్యంగా మద్దతు పలికింది. తెలంగాణ ప్రజల నుంచి దోచుకున్న సొమ్మును కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇచ్చింది. అక్కడ గెలిచిన కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణలో భారాసకు మద్దతిస్తోంది. దేశమంతటా స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తెలంగాణకు అది సాకారం కాలేదు. అప్పుడు ఒక గుజరాతీ బిడ్డ తెలంగాణ ప్రజల స్వాతంత్ర్యం కోసం కృషి చేశారు. నాటి హోంమంత్రి సర్దార్‌పటేల్ చొరవతో తెలంగాణ భారతావనిలో కలిసింది. ఇప్పుడు మరో గుజరాతీ బిడ్డగా నేను తెలంగాణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నా.

### ప్రధాని నరేంద్ర మోదీ 84 కోట్ల మందికి ఉచిత బియ్యం: కిషన్‌రెడ్డి

దేశంలో 84 కోట్ల మందికి ఉచితంగా 6 కేజీల చొప్పున ఉచితంగా బియ్యం అందిస్తున్న ఘనత మోదీ సర్కారుదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కరోనా సమయంలో దేశంలోని పౌరులందరికీ ఉచితంగా టీకా అందించారన్నారు. పసుపు రైతుల గోసను మోదీ పెద్ద మనసుతో పట్టించుకున్నారన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5 లక్షల ఆరోగ్య బీమాను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారాస, కాంగ్రెస్, మజ్లిస్‌లు కలిసి కుట్రలు చేస్తున్నాయని, కార్యకర్తలు, ప్రజలు వాటిని తిప్పికొట్టాలన్నారు.

### మాట నిలబెట్టుకొనే నాయకుడు మోదీ: ఈటల రాజేందర్

మాట ఇస్తే నిలబెట్టుకొనే నాయకుడు మోదీ అని.. అబద్ధాలతో మోసగించే వ్యక్తి కేసీఆర్ అని ఈటల రాజేందర్ అన్నారు. పేదలకు రెండు పడకల ఇళ్లు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోలేని కేసీఆర్ ప్రజల్లోకి ఏ ముఖం పెట్టుకొని వెళ్తారని ప్రశ్నించారు. పుట్టే బిడ్డపై రూ.1.25 లక్షల అప్పును చేసి పెట్టారని విమర్శించారు. పసుపు బోర్డు హామీని భాజపా నెరవేర్చిందని, దేశంలో 3.5 కోట్ల ఇళ్లను నిర్మించి ఇచ్చిందన్నారు. భాజపా వచ్చాక.. కుటుంబంలో వృద్ధాప్యంలో ఉన్న దంపతులిద్దరికీ పింఛను పథకం వర్తింపజేస్తామన్నారు.

# ఎన్డీయే.. మునిగే నావ

(మొదటి పేజీ తరువాయి)

గందరగోళపరిచేలా ప్రధాని స్థాయి వ్యక్తి మాట్లాడటం బాధాకరం. శోచనీయం. ఖండనీయం" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రధానితో ఉంటే వారు మంచివాళ్లు. లేదంటే అవినీతిపరులా? అని ప్రశ్నించారు. "ప్రకాశ్‌సింగ్ బాదల్ సీఎంగా, సుఖ్బీందర్‌సింగ్ బాదల్ ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాళ్లతో మీరు పొత్తులు పెట్టుకోవచ్చు. కశ్మీర్‌లో ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె మెహబూబాతో కలిసి పనిచేయొచ్చు. చంద్రబాబు సీఎంగా, ఆయన కుమారుడు లోకేశ్ మంత్రిగా ఉన్నప్పుడూ తెదేపాతో కలిసి పనిచేయొచ్చు. జనతాదళ్(ఎస్) దేవేగౌడ, వారి కుమారుడు కుమారస్వామితో... బాల్‌ఠాక్రే కుమారుడు ఉద్ధవ్‌ఠాక్రేతో పొత్తు పెట్టుకోవచ్చు. అప్పుడు రాజులు, యువరాజులు, వారసత్వం గుర్తుకురాదు. మీకు పనికొచ్చే సమయంలో ఒకలాగా? మీకు పనికిరాని సమయంలో మరోలాగా... మాట్లాడడం ఎంతవరకు సమంజసమో ఆలోచించుకోవాలి" అని కేటీఆర్ మండిపడ్డారు. ప్రధాని కథలు చెప్పడంలో ఆరితేరారని, ఆయన నటనకు ఆస్కార్ పురస్కారం వచ్చినా వస్తుందని కేటీఆర్ ఎద్దేవాచేశారు. నిజామాబాద్ పర్యటనలో ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ హైదరాబాద్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**వారిపై కేసులు ఏమయ్యాయి?**

"ఎన్‌డీఏ మునిగిపోతున్న నావ. ఒకవైపు పార్టీలన్నీ మిమ్మల్ని వదిలిపెట్టి వెళ్తుంటే... ఎన్డీయేలో చేరడానికి మమ్మల్ని పిచ్చికుక్క ఏమైనా కరిచిందా? మేం పిచ్చోళ్లమా? కేసీఆర్ ఒక పోరాట యోధుడు. ఆయన మోసగాళ్లతో కలిసి పనిచేయరు. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు హేమంత్ బిశ్వశర్మపైన ఉన్న కేసు... మీ పార్టీలో చేరాక ఏమైంది? ఇక్కడి ఎంపీ సీఎం రమేశ్, సుజనాచౌదరిలపై ఐటీ, ఈడీ కేసులు పెట్టారు కదా? అవి ఏమయ్యాయి? నారాయణ రాణే, జ్యోతిరాదిత్య సింధియాలపై పెట్టిన కేసులు ఏమయ్యాయి? వారసత్వ రాజకీయాల గురించి మోదీ మాట్లాడుతున్నారు... మరి జ్యోతిరాదిత్య సింధియా, అనురాగ్ ఠాకూర్‌లు ఎవరు? జై షా ఎవరు? ఆయనేమైనా క్రికెటరా? కోచా? ఆయన్నెందుకు బీసీసీఐ ప్రధాన కార్యదర్శి చేశారు? పీఎం, సీఎం... ఇద్దరు అత్యున్నత పదవుల్లో ఉన్న వారి మధ్య జరిగిన ఒక అధికారిక సమావేశాన్ని నీచమైన రాజకీయాలకు మోదీ వాడుతున్నారు. రాజకీయాల కోసం ఇంత నీచానికి దిగజారిన వ్యక్తి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం మాకు లేదు. ప్రధాని అబద్ధాల తర్వాత ప్రతి అధికారిక సమావేశానికి ఒక కెమెరాని తీసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చేలా ఉంది. ప్రధాని తాను నీతిమంతుడినని మాట్లాడుతారు. మరి అదానీ విషయంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయడానికి ఎందుకు భయపడ్డారు?

### మేము దిల్లీకి బానిసలం కాదు

మా పార్టీలో ఎవరు ముఖ్యమంత్రి కావాలో నిర్ణయించేది మా ఎమ్మెల్యేలు. మీ(ప్రధాని) దగ్గర నిరభ్యంతర పత్రం పొందాల్సిన అవసరమేముంది? మేం దిల్లీకి, గుజరాత్‌కు బానిసలం కాదు. ప్రజాస్వామికంగా రెండుసార్లు గెలిచాం. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌నే ప్రజలు గెలిపించుకోనున్నారు. గత శాసనసభ ఎన్నికల్లో 105 స్థానాల్లో భాజపా డిపాజిట్ గల్లంతైంది. మోదీ, అమిత్‌షా, నడ్డా... ఇంకా భాజపాలో ఎవరికైనా దమ్ముంటే తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేసుకోండి. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, ప్రయత్నాలు చేసినా ఈసారి 110 అసెంబ్లీ స్థానాల్లో భాజపాకు డిపాజిట్లు గల్లంతవడం ఖాయం. ఈసారి ఒక్క ఎంపీ కూడా తెలంగాణలో గెలవరు" అని కేటీఆర్ సవాల్ విసిరారు.

## ఓ వ్యక్తి బ్యాంకు ఖాతాలో రూ.14 లక్షలు మాయం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకునే నిమిత్తం సంబంధిత పత్రాలు ఇచ్చాడు. దాన్ని పరిశీలించిన క్యాషియర్ ఖాతాలో అంత మొత్తం లేదని చెప్పడంతో ఆయన అవాక్కయ్యారు. ఈ విషయమై 30న రాతపూర్వకంగా మేనేజర్‌కు ఫిర్యాదు చేశాడు. సెప్టెంబరు 5న ఒకసారి రూ.6 లక్షలు, మరో విడత రూ.5 లక్షలు, 6వతేదీన రూ.3 లక్షల చొప్పున మొత్తం రూ.14 లక్షలు బ్యాంకులో పనిచేసే ఓ వ్యక్తి ఖాతాకు బదిలీ అయినట్లు అంతర్గత విచారణలో బ్యాంకు అధికారులు గుర్తించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సొమ్ము ఖాతాలో జమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చిన బ్యాంకు అధికారులు, తర్వాత స్పందించడం లేదంటూ బాధిత కుటుంబ సభ్యులు స్థానిక సర్పంచి భర్త కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకు వద్ద ఆందోళనకు దిగారు. తమ కుటుంబసభ్యుడు అనారోగ్యంతో మంచాన పడ్డాడని, వైద్య ఖర్చుల కోసం తక్షణమే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులు ఆందోళనకు దిగిన సమాచారాన్ని సిబ్బంది సెలవులో ఉన్న బ్రాంచి మేనేజర్ హుసేన్ బాషా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఫోన్‌లో బాధితులతో మాట్లాడారు. ఓ ఉద్యోగి పొరపాటు చేసిన విషయం వాస్తవమేనని, విచారణ కొనసాగుతోందని, న్యాయం చేస్తామని భరోసా ఇవ్వడంతో బాధితులు ఆందోళన విరమించారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలివ్వండి

## సమాచార మంత్రికి టీడబ్ల్యూజేఎఫ్ వినతి

జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షుడు పులిపలుపుల ఆనందం తదితరులు మంగళవారం రాష్ట్ర సమాచార శాఖ మంత్రి మహేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మంత్రితో ఇండ్ల స్థలాల సమస్యపై చర్చించారు. ఇండ్ల స్థలాల కోసం వేలాదిమంది జర్నలిస్టులు సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత తొమ్మిదేళ్ళుగా ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేయడమే కాకుండా, తాము సదస్సులు, సమావేశాలు, ధర్నాలు కూడా చేయడం జరిగిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జర్నలిస్టులకు ఇండ్ల



స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నారని, అందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారున్నారు. హైదరాబాద్ తోపాటు పలు పట్టణాలు, నగరాల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు మాత్రం ఇండ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ జరగడం లేదని, దీని వల్ల జర్నలిస్టులంతా తీవ్ర నిరాశతో ఉన్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ లో దాదాపు ఐదారు వేల మంది జర్నలిస్టులు వివిధ హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా ఉన్నారని, ఆయా సొసైటీలకు స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని, అదేవిధంగా సీఎం కేసీఆర్ కూడా అసెంబ్లీలో హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇళ్ళస్థలాల సమస్యను పరిష్కరించి జర్నలిస్టులలో ఉన్న అసంతృప్తిని తొలగించాలని వారు మంత్రిని కోరారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి కేటాయించి స్థలాన్ని ఆ సొసైటీకి, అదేవిధంగా జూబ్లీహిల్స్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ పరిధిలో గోపనపల్లిలో ఉన్న తొమ్మిదెకరాల భూమిని ఆ సొసైటీకి అప్పగించాలని వారు మంత్రిని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రుల్లో హెల్త్ కార్డులు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కె. పాండురంగారావు, జే. ఉదయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ప్రిన్సిపల్ ఆవుల పద్మ

అంబర్‌పేట్ : అక్టోబర్ 03 (వాయిస్ టుడే) విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కేర్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. తమ స్కూల్లో బాలికలకు ఆత్మరక్షణ కోసం ప్రత్యేక కరాటే క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటే క్రీడల్లో రాణించినప్పుడే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. ముంబైలో జరిగిన కరాటే ఛాంపియన్షిప్ లో మెడల్స్ గెలిచిన విద్యార్థులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు.

ముంబైలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2023లో నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు 10 మంది ఛాంపియన్స్ గా నిలిచారు. ముంబై అందేరి స్పోర్ట్స్ గ్రౌండ్ లో 2వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ లో ఆరు దేశాలు పాల్గొన్నాయి. ఎంతో కాలంగా శిక్షణ పొంది నైపుణ్యం ఉన్న విదేశీలపై కేర్ మోడల్ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. కేర్ మోడల్ హై స్కూల్లో కరాటే మాస్టర్ కళ్యాణ్ గౌడ్ తో శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని అరు గోల్డ్ మెడల్స్ రెండు సిల్వర్ మెడల్స్ మూడు కాంస్యం మెడల్స్ ను సాధించారు.శ్రేయ, విధుల, సోమన్స్ , సన, విగ్నేశ్వరి , అభినవ్ , అఖిల్, మనోజ్ , యశస్విని , వందన లు మెడల్స్ సాధించిన వారిలో ఉన్నారు.

## తార్నాక డివిజన్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



సికింద్రాబాద్ తార్నాక అక్టోబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పరిధిలోని తార్నాక డివిజన్లో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్రెడ్డిలతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రజలకు సదుపాయాలను కల్పించేందుకు పెద్ద పీఠ వేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టి వివిధ కీలక ప్రాజెక్టులను సికింద్రాబాద్ నియోజకవర్గంలో చేపట్టినట్లు పేర్కొన్నారు. రూ.13.05 కోట్ల ఖర్చుతో లాలాపేట నూతన ప్రభుత్వ ఆస్పత్రి భవనం నిరిస్తున్నామన్నారు. రూ.6.99 కోట్లతో కళ్యాణమండపం, రూ.ఆరు కోట్లతో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పనులను ప్రారంభించినట్లు తెలిపారు. నాగార్జుననగర్ లో కొత్త బస్తీ దవాఖానా, రూ.25 లక్షలతో పార్కులో అభివృద్ధి పనులు, రూ.50 లక్షలతో సీవరేజీ, మంచినీటి పైపైన్, రూ.22 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించినట్లు వివరించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి దళిత బంధులో భాగంగా కేటాయించిన 7 సీవరేజ్ డీ సిల్టింగ్ వాహనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత, బీఆర్ఎస్ యువనాయకులు కిశోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే ప్రజలు నీరాజనాలు

బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి




బాలానగర్ : అక్టోబర్ 3(వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ, మజీద్ గల్లీలో ఇటీవల చేపట్టిన వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతాప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేశారని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజనీర్ ఏఈ రషీద్, వర్క్ ఇన్స్పెక్టర్ రాములుతో కలిసి కార్పొరేటర్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు ఎప్పటికప్పుడూ పర్యవేక్షించి సకాలంలో పనులు పూర్తి చేసినందుకు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్ పరధిలో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు రాబోయే ఎన్నికల్లో అండగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా, నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, బాలకృష్ణ చారి, మహమ్మద్ ఇర్ఫాన్, మహేందర్ రెడ్డి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజలకు అండగా ఉంటు వారి సమస్యలను పరిష్కరిస్తాం ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ని తన నివాసం వద్ద కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలకు చెందిన ప్రజలు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించిన జంపన ప్రతాప్



సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి) ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్ స్కూల్ అండ్ హాస్టల్ స్టూడెంట్స్ డివిజనల్ లెవెల్ గేమ్స్ స్పోర్ట్స్ సెలెక్షన్స్ ఈ రోజు న్యూ బోయినపల్లి ప్లే గ్రౌండ్లో ప్రారంభమైయ్యాయి. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ జంపన ప్రతాప్. ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ సంధ్య రాణి ముఖ్య అతిథులుగా హాజరై ఈ సెలెక్షన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ పలు క్రీడాపోటీలకు బోయినపల్లి ప్లే గ్రౌండ్ ఆతిధ్యమిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమములో జగదీష్. గిరిజన బాలుర వసతి గృహం వార్డన్ లల్లూ .జంపన రవి. రాజేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కె పి వివేకానంద్ 121వ రోజు ప్రగతి యాత్ర

### 5కోట్ల 93 లక్షల వ్యయంతో

## బాచుపల్లి లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే : నిజాంపేట్ మున్సిపాలిటీ బాచుపల్లి పరిధిలో ఈరోజు ఎమ్మెల్యే కె పి వివేకానంద్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమీషనర్ రామకృష్ణ రావు 17,19, 20 వ డివిజన్ల పరిధిలో ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కాసాని సుధాకర్, ఆగం రాజు ముదిరాజ్, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్ లతో కలిసి పాద యాత్ర చేసారు. పాదయాత్ర లో భాగంగా 5కోట్ల 93 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 60 ఏళ్ల నుంచి చేయ లేని ఎన్నో అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తొమ్మిదేళ్లలో చేపట్టినట్లు తెలిపారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగింది. ప్రజా పరిపాలన దార్శనికుడు సీఎం కేసీఆర్ అని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్



ఓపెన్ జిమ్, సీసీ రోడ్, చిల్డ్రన్స్ పార్క్ ఆధునీకరణ, భూగర్భ డ్రైనేజీ, ప్రహరీ గోడ, కమ్యూనిటీ హాల్, స్పోర్ట్స్ ఏరియా, నిర్మాణ పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే కె పి వివేకానంద్

ముచ్చటగా మూడో సారి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు,ఆయా డివిజన్ అధ్యక్షులు మరియు అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా విభాగాల అధికారులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు,స్థానిక నివాసులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ యూనివర్సిటీ పట్ల ఓయూలో హర్షం వ్యక్తం చేసిన గిరిజన శక్తి నాయకులు

సికింద్రాబాద్ తార్నాక అక్టోబరు 03 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించడం పట్ల ఉస్మానియా యూనివర్సిటీలో గిరిజన శక్తి విద్యార్థి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆర్ట్స్ కళాశాల వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ మాట్లాడుతూ, ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు గిరిజన శక్తి విజయమని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లో పేర్కొనబడిన తెలంగాణ రాష్ట్రంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఆనాటి కేంద్ర ప్రభుత్వం బిల్లులో పెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2019లో ములుగు జిల్లా, లకారం గ్రామం వద్ద 335 ఎకరాలను కేటాయించడం జరిగిందని చెప్పారు. నాటి నుండి ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో పది కోట్లు కేటాయించిన ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదన్నారు. ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా గిరిజన శక్తి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలో ఉస్మానియా కాకతీయ యూనివర్సిటీ కేంద్రాలుగా అనేక సభలు సమావేశాలు, చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహించి అనేక పోరాటాలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి అలుపెరుగని విన్నపాలు చేశామని చెప్పారు. ఇన్ని రోజులకు ప్రధాని మోడీ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, రాష్ట్ర కోఆర్డినేటర్ నందు నాయక్, కార్యదర్శి నరేష్ నాయక్, సంయుక్త కార్యదర్శి శివాజీ నాయక్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బాసు నాయక్, సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## ఈనెల 5న మంత్రి కేటీఆర్ కూకట్ పల్లి రాక

### నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపు

కూకట్ పల్లి, అక్టోబర్ 3(వాయిస్ టుడే) నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు 45 రోజుల పాదయాత్ర ముగించుకున్న అనంతరం దీనికి సంబంధించి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రగతి నివేదన సభకు ముఖ్యఅతిథిగా మంత్రి కేటీఆర్ ఈనెల 5న సాయంత్రం 4 గంటలకు విచ్చేస్తున్నారు. ఈ నేపద్యంలో ఫోరమ్ మాల్ వద్ద కేటీఆర్ పార్కు స్థలమును పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రగతి నివేదన సభకు మంత్రి కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ఆయన రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం ప్రగతి నివేదన సభలో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక వేలాది కోట్లతో కూకట్ పల్లి నియోజక వర్గాన్ని అభివృధి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వందే అని ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు. నియోజకవర్గంలోని 15 వేల మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, అలాగే 45 వేల మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు, అర్హులైన వారికి విడుతల వారీగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. ఈనెల 5న జరుగబోయే ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తప్పకుండా విచ్చేసి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కృష్ణారావు కోరారు.



బిసి జన జాగరణ



# రౌండ్ టేబుల్ సమావేశం సక్సెస్

- ఇంకెన్నాళ్లు బీసీలు చేయి చాపడం...
- బీసీలకే రాజ్యాధికారం రావాలి.. తెలంగాణలో బీసీలదే సీఎం పవర్..
- బీసీల జన జాగరణ ఐక్య వేదిక కన్వీనర్ బేరి రాంచందర్ యాదవ్..
- బీసీల సత్తా ఏంటో చూపిస్తా....

రంగారెడ్డి అక్టోబర్3, వాయిస్ టుడే ప్రతినిధి : బీసీలను 75 సంవత్సరాల పాటు ఆంగ్లేయుల పాలనలో బాంచన్ దొర నీ కాల్మొక్త అనే స్థాయి వరకు తీసుకువచ్చింది. మనందరికీ తెలిసిన విషయమే. కానీ ఈ రోజులలో ఎవరి సొమ్ము ఎవరి ఫాలో అవుతుంది ఎవరి టాక్స్ లు ఎవరు వాడుకుంటున్నారో బీసీ నేతలకు అర్థమైందని బీసీల జన జాగరణ కన్వీనర్ బేరి రామ్ చందర్ యాదవ్ దుయ్యబట్టారు, చందానగర్ లోని సుప్రజ హోటల్లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన అధ్యక్షతన జరిగిన బీసీల సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు, బీసీలకు వచ్చే సంక్షేమ ఫలాలను ఇష్ట రాజ్యాంగ ఇతర కులాలకు వాడుకొని బీసీలను నడిరోడ్లపై అన్నమో రామచంద్ర అంటూ డిగ్రీలు ఉన్నత చదువులు చదివి పొట్ట చేత పట్టుకొని చిన్నపాటి ఉద్యోగాల కోసం భాగ్యనగరంలో వెతకడం మొదలు పెట్టారన్నారు, స్వాతంత్రం సిద్ధించి స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న బీసీలకు నేటి వరకు స్వాతంత్రం లభించలేదన్న మాట వాస్తవమని ఆయన నిరూపించారు, బీసీలలో ఐక్యత లోపం కారణంగా ఇలాంటి దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎవరి తలరాత మారుతుందో. బీసీ నేతలకు మంచిగా అర్థమైందని స్పష్టం చేశారు, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ప్రభుత్వంలో కుటుంబ పాలన వ్యవస్థ లాగా 15 సంవత్సరాల పాటు రాజ్యమేలాడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు, ఆనాడు బ్రిటిష్ వాళ్ళు ఎక్కడి దేశం నుంచి వచ్చి ఆంధ్రప్రదేశ్ ను అల్ల కొల్లోలం చేసినట్లే తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్నారు, ఇలా ఉండగా శేరిలింగంపల్లి నియోజక వర్గంలో బీసీలు ఇంట్లో దాక్కున్నారా, ప్రజలలో ఉన్నారా, డబ్బులు ఇచ్చి ఓట్లేపించు కుంటున్నారా...? అనే ప్రశ్న తలెత్తింది అన్నారు, నవ సమాజం కోసం తెలంగాణ ఉద్యమాలలో అసువులు బాసిన తెలంగాణ పోరాటపటిమగల ఉద్యోగులు, శ్రీకాంత్ చారి లాంటి వాళ్ల సాధించిన తెలంగాణలో కాలయాపన చేసుకుంటూ ఉన్నది దోచు కోవడానికి వీళ్ళు ప్రయత్నాలు చేయడంలో ఎలాంటి సందేహం లేదని సూచించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అన్ని డివిజన్లలో ఎలాంటి అభివృద్ధి జరగకపోవడంతో ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారని ఆయన ఫక్కున నవ్వుకుంటున్నారు, ఓట్ల కోసం కుల సంఘాలను మభ్యపెట్టి ఓటరు బ్యాంకుగా మార్చుకోవడానికి ఇన్ని పన్నాగాలు పన్నుతున్న బీసీలలో ఐక్యం ఎందుకు రావడం లేదని బీసీ నాయకులతో ప్రశ్నించారు, ఈ విషయంలో నేతలు తమలో తాము అవగాహన కల్పించుకొని వాస్తవాలు చెప్పిన పేరి రామచందర్ యాదవ్ కు సమాధానం ఇస్తూ అలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా బీసీల ఐక్యత కోసం పోరాడదాం అని అందరూ ఆయన ముందు ఒట్టేసి చెప్పారు, మహిళలు, బీసీ నేతలు, జర్నలిస్ట్ సంఘాలు, అడ్వకేట్లు, అన్నారు, ఇలాంటి పాలనలో శేరిలింగంపల్లి నియోజక వర్గాన్ని పొట్ట గడవడానికి పూట నింపుకోవడానికి ఆడింది ఆట పాడిందే పాటగా వ్యవహరించడంతో బీసీలు సంఘటితం కాక తప్పలేదని ఆయన స్పష్టం చేశారు, తెలంగాణ 33 జిల్లాలలో బీసీలను సంఘటితం చేసి భారీ ఎత్తున ఎన్నికలలోపే బీసీలకు రాజ్యాధికారం వచ్చేలా బరోపేతం చేస్తామన్నారు, 60 సంవత్సరాల పాటు బీసీలు ఎప్పుడు బాగుపడతారని రాత్రింబవళ్లు ఆలోచన చేస్తూ ఆలోచిస్తూ బ్రతికాననని స్పష్టం చేశారు, రాబోయే ఎన్నికలలో బీసీ అభ్యర్థులు ఏ పార్టీ నుండి అయినా వారిని గెలిపించి బీసీల సమస్యలను పరిష్కరించు కుందామని పేర్కొన్నారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి బీసీ నాయకుడు హాజరై మనలను నట్టేట ముంచుతున్న పక్క రాష్ట్ర వ్యక్తులను మట్టి కల్పించడానికి సిద్ధం కావాలని హెచ్చరించారు, అలాంటి సమయంలోనే బీసీలకు బీసీ కార్పొరేషన్ నుండి సంక్షేమ పథకాలే కాకుండా బీసీలు మూడు పూటలా తిండి తిని వారికి మంజూరయ్యే పథకాలను సద్వినియోగం చేసుకుంటారన్నారు, గ్రామీణ స్థాయి నుండి తన స్థాయి వరకు పెత్తందారులే రాజ్యమేలుతుంటే బీసీలు చూస్తూ ఊరుకొండేది లేదని వారు పండుకునే పరుపు కిందికి నీళ్లు తీసుకురావాలని వ్యాఖ్యానించారు, తెలంగాణ బీసీల అభివృద్ధి కోసమే ఏర్పడిందని, ఇతరులు పెత్తనం చెలాయించి ఇతరుల పైన జులుం చూపిస్తే ఓటు తోటే ఓడ కొట్టడం ఖాయం అన్నారు, అనంతరం బీసీ నేతలు ఏకమై బీసీల ఐక్యత వర్ధిల్లాలని భారీ ఎత్తున నినాదాలు చేశారు, ప్రస్తుతం మూడు నెలల్లో జరగబోయే ఎన్నికలలో జర్నలిస్టులు సంఘటిత మవు తున్నారని పక్క రాష్ట్రం వాళ్లకు లాంటి అవకాశం ఇవ్వకుండా జర్నలిజంతో నిరూపిస్తామని హామీ ఇచ్చారు, ఈ సమావేశంలో బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ బేరి రామచందర్ యాదవ్, సాయిలు, కోలహాలం బట్టు రాజు, ఆంజనేయరాజు, వెంకటేశ్వరరాజు, రామకృష్ణ, పరమేష్, వార్త జర్నలిస్టు నారాయణ, లతో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## చెంగిచెర్ల జై యువశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట...



# 5,07,000/ రు. లడ్డును కైవసం చేసుకున్న బాల బోయిన సంతోష

మేడిపల్లి, చెంగిచెర్ల, అక్టోబర్ 03( వాయిస్ టుడే) : జై యువశక్తి యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చెంగిచెర్ల ఒకటవ డివిజన్ పరిధిలోని రాజేష్ నగర్ కాలని జలమండలి ఆఫీసు వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద సోమవారం సాయంత్రం సమయం ఎనిమిది గంటలకు లడ్డు వేలం పాటలో బింగి పెంటయ్య యాదవ్, పెద్ద కూతురు బాల బోయిన సంతోష పాల్గొని, గణేష్ లడ్డు ప్రసాదమును ఐదు లక్షల ఏడు వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకోవడం జరిగింది. చెంగిచెర్ల లో 2013 సంవత్సరం నుండి 2022 వరకు గత 10 సంవత్సరం లలో వినాయక మండపం వద్ద అత్యధిక ధరకు లడ్డు. ఈ సంవత్సరం కైవసం చేసుకోవడం జరిగిందని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని , లడ్డు వేలం పాటను జయప్రదం చేసినందుకు అందరికీ ,జై యువ శక్తి యూత్ క్లబ్ గణేష్ ఉత్సవ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, బింగి శ్రీకాంత్ యాదవ్, బింగి యోగేష్ యాదవ్, అంజి యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త విక్రం గౌడ్, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్న, తదితరులు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శంగా శేరిలింగంపల్లి అభివృద్ధిలో అగ్రస్థానం

## ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి బీ అక్టోబర్ 3(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్, ఈస్ట్ సాయి నగర్, శ్రీ తులసి నగర్, తులసి నగర్, జీఎస్ఆగర్ నగర్ జన్మ భూమి కాలనీ, గణేష్ నగర్, ఉజ్జహిని మహంకాళి నగర్, గాంధీ నగర్, కమలమ్మ బస్తి, మహావీర్ నగర్, ఇంద్రహిల్స్ కాలనీ, మహంకాళి నగర్,జయ నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 30 లక్షల అంచనావ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మంగళవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి కెసీఆర్ మార్గదర్శకం లో మంత్రివర్యులు కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగాఎ తీర్చి దిద్ది అగ్రగామి నిలిమపామని అన్నారు. అదేవిధంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నా మని తెలిపారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తులా కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ గారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే ప్రభుత్వం లక్ష్యం

## ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



ఫతే నగర్ : అక్టోబర్ 3(వాయిస్ టుడే) ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలిపారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ నగర్ లో నూతనంగా రూ.20 లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వాటర్ వర్క్స్ డీజీఎం శంషీర్ తో కలిసి కార్పొరేటర్ పర్యవేక్షించారు. మౌలికమైన వసతులతో పాటు సౌకర్యవంతమైన డ్రైనేజీ వ్యవస్థ మరియు రహదారుల కల్పన దిశగా విస్తృతంగా పనులను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తోడ్పాటుతో స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో ప్రతి అభివృద్ధి పనిలో ఫతేనగర్ డివిజన్ ఆదర్శంగా ముందుకు సాగుతున్నట్లు, నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్నందున పనుల్లో ఏమాత్రం నాణ్యతా లోపాలు లేకుండా అత్యంత పకడ్బందీగా పర్యవేక్షించి పూర్తి చేయాలని వాటర్ వర్క్స్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, బాలకృష్ణ, శ్రీనివాస్, రవీందర్ గౌడ్, సాయినాథ్ గౌడ్, భాగయ్య, లతీఫ్, మాలిక్, సురేందర్ నాయుడు పాల్గొన్నారు.

## గొడుగులను పంపిణీ చేసిన జూటూరు కీర్తి రెడ్డి అభిమానులు

జూబ్లీహిల్స్ అక్టోబర్ 3 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ లోని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తి రెడ్డీ ప్రత్యేకంగా తమ వంతు తయారు చేయించిన గొడుగులను వీధి వ్యాపారులకు కీర్తి రెడ్డీ ఆదేశాల మేరకు అభిమానులు పంపిణీ చేశారు.

నియోజకవర్గ పరిధిలోని షేక్ పేట, రేహమత్ నగర్, బోరబండ, వెంగళరావు నగర్, ఎర్రగడ్డ డివిజన్ పరిధిలలో మంగళవారం గొడుగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి అభిమానులు మాట్లాడుతూ ఇబ్బందులకు గురవుతున్న చిరు వ్యాపారులకు సహకారం అందించాలని ఉద్దేశంతో గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. జూటూరు కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో గత కొంతకాలంగా గొడుగుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందిరా, శ్రీధర్ రెడ్డీ, నవీన్ కుమార్, మల్లి గౌడ్, గోపి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్, సన్నీ, సద్దాం, రాజు, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి మల్లారెడ్డి ఇంటి ముందు ధర్నా నిర్వహించిన సిఐటియు నాయకులు

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి) భవన నిర్మాణ కార్మికులకు లక్ష బైకులు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని, సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఐలాపురం రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు బోయిన్పల్లి లో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి నివాసం ముందు సిఐటియు భవన నిర్మాణ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు ఏ విధంగా అయితే బంధు లు ఇస్తున్నారో, భవన నిర్మాణ కార్మికులకు కూడా భవన బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మంత్రి మల్లారెడ్డిని వారి అల్లుడు మరీ రాజశేఖర్ రెడ్డిని అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. మంత్రి మల్లారెడ్డి ఇంట్లో లేనందున, పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా చేస్తున్న స్థలానికి చేరుకున్న పోలీసులు, కార్మికులకు నచ్చజెప్పి ధర్నా ను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సిఐటియు నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మామిళ్ళ నాగేష్

జూబ్లీహిల్స్, అక్టోబర్ 3(వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లోని సయ్యద్ మేరాజలి జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో లోని వరల్డ్ హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మామిలా నాగేష్ గారిని వర్కింగ్ ప్రెసిడెంట్ సౌత్ ఇండియా గా డాక్టర్ షమీం ఖాన్ నియమించారు. మామిళ్ళ నాగేష్ ను సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సయ్యద్ మీరాజ్ అలీ జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కోఆర్డినేటర్ షబ్బీర్ శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ జమీల్ జనరల్ సెక్రెటరీ లైఫ్ నెంబర్ రహీం నజీర్ ఇతరులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ కు కృతజ్ఞతలు

### ఎం.ఎల్.ఆర్ & అక్షయ కాలనీ అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్

మేడిపల్లి, చెంగిచెర్ల, అక్టోబర్ 03 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల ఎంఎల్ఆర్, అక్షయ కాలనీ లో నూతనంగా స్టీట్ నెంబర్ 2 , స్టీట్ నెంబర్ 7 , గల సిసి రోడ్లు సాంక్షన్ అయినందుకు స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన ఎంఎల్ఆర్, అక్షయ కాలనీ అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కీసర కళ్యాణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి మేకల అశోక్ రెడ్డి. అదేవిధంగా మిగతా రోడ్లు గురించి కుడా చర్చించడం జరిగిందని దానికి కార్పొరేటర్ సానుకూలంగా స్పందించారని , అదేవిదగా నాలుగో లైన్ రోడ్, మరియు ఐదొవ, లైన్ రోడ్డుపై నిలిచే వాటర్ ని డ్రైనేజీలకు మళ్ళించడానికి అతి త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలియజేశారని తెలిపారు.





## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో సస్పెన్షన్ వేటు

బోడుప్పల్, అక్టోబర్ 03 (వాయిస్ టుడే) : బోడుప్పల్ నగరపాలక సంస్థ నందు ఏప్రిల్ –2023 మాసంలో రెండు రోజుల ఆస్తి పన్ను జమ వివరములు లేకపోవడంతో అంతర్గత ఆడిట్ నిర్వహించి సుమారు 30 లక్షలు జమ కాకపోవడంతో గమనించి దీనికి బాధ్యులుగా ఒక రెవెన్యూ ఆఫీసర్, ఒక అకౌంటెంట్ పై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుండి సస్పెన్షన్ ఆర్డర్ జారీ అయింది. ఇట్టి విషయంలో బాధ్యులైన 11 మంది బిల్ కలెక్టర్ ను విధుల నుంచి బోడుప్పల్ కమిషనర్ విధుల నుంచి తొలగించారు. వీరిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



## మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

సంగారెడ్డి జిల్లా, పుల్కల్ మండలం: పుల్కల్ మండలం పరిధిలో గోగులురు గ్రామానికి చెందిన కార్తీక్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆయన జన్మదిన వేడుకలను జిల్లా ఆసుపత్రిలో ఉన్న వారందరికీ అన్నదానం చేసి అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లలందరికీ అన్నం దానం చేసి వారితో కలిసి భోజనం చేసి సంతోషం వ్యక్తం చేశారు ఇలా కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ నాకు నా పుట్టినరోజు పది మందికి భోజనం పెట్టాలని ఆలోచనతో నేను నా జన్మదిన వేడుకలను అందరితో కలిసి అందరికీ భోజనం వడ్డించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది అని ఆయన చెప్పారు మనము ప్రతిరోజు మన కుటుంబ సభ్యులతో భోజనం చేస్తాము జన్మదిన వేడుక రోజు ఒక్కరోజైనా అనాథ పిల్లలతో భోజనం చేస్తే ఆ ఆనందంలో ఉన్నంత సంబరము ఇంకా ఎక్కడ లేదో అని తెలిపారు.



## కృష్ణానంద స్వామి కి సన్మానం

దోమకోండ అక్టోబర్3 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా దోమకోండ మండల కేంద్రము లోని చాముండేశ్వరి దేవాలయంలో మంగళవారం కృష్ణానంద స్వామి గీత ప్రవచనం చెప్పారు. కమిటీ సభ్యులు కృష్ణానంద స్వామి ని ఘనంగా సన్మానం చేశారు.

### నవ చైతన్య యూత్ అసోసియేషన్

# గణనాథుడికి ఘనంగా వీడ్కోలు





ఘట్కేసర్, అక్టోబర్ 03 (వాయిస్ టుడే) : మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ఎదులాబాద్ గ్రామంలో నవచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమర్జనం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దిడ్డికాడి బస్తిలో గల నవ చైతన్య యూత్ అసోసియేషన్ గణనాథుడికి సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం బస్తిలో ఏర్పాటు చేసిన రంగు రంగుల లైటింగ్, డి జే సౌండ్. మధ్య బస్తీ వాసులు మహిళలు, యువకులు, చిన్నారులు తలపాగలు ధరించి వేసిన స్టెప్పులు అందరిని ఎంతగానో ఆకట్టుకుంది. ఊరేగింపు కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఉపసర్పంచ్ ఉప్పు లింగేశ్వర్ రావ్ నాయకులు మాజీ సర్పంచ్ బట్టె శంకర్, కందుల కుమార్ ముదిరాజ్, గాయరు విశ్వనాథం, కానుగంటి శ్రీనివాస్, బింగి యుగేందర్ గౌడ్, చిర్ర భాస్కర్, నవచైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు బింగి శ్రీనివాస్ గౌడ్, గాజుల శ్రీనివాస్, బింగి సురేష్ గౌడ్, బింగి రాజు గౌడ్, దయానంద్ గౌడ్, గాజుల సంతోష్, బింగి బాలరాం గౌడ్, జవ్వాజి భాస్కర్, కటికం రాము, లక్ష్మణ్, ఎర్రోళ్ల అనీల్, మంగళి పరమేష్, భరత్, విజ్జు, అజయ్ గౌడ్, టింకు, గాజుల సాయి యువకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### గణనాథుని శోభయాత్ర ఉత్సవాలకు ముఖ్య అతిథిగా

# టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

బోడుప్పల్, అక్టోబర్ 03 (వాయిస్ టుడే) : ఈరోజు ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ గ్రామం మక్త గ్రామం లో ముదిరాజ్ సంఘం, యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణనాథుని శోభయాత్ర ఉత్సవాలకు వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,ఓబిసి డిక్లరేషన్ కమిటీ కో–చైర్మన్, స్ట్రాటజీ కమిటీ సభ్యులు తోటకూర వజ్రేష్ యాదవ్, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వజ్రేష్ యాదవ్ తో పాటు చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు కట్ట ఆంజనేయులు గౌడ్,ఘట్కేసర్ మండల్ వర్కింగ్ అధ్యక్షులు పల్లె బాబు రావు గౌడ్,ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,వార్డ్ మెంబెర్ భోజ రెడ్డి,వార్డ్ మెంబెర్ మంచాల సుధాకర్,నర్సింగ్ ముదిరాజ్,మాజీ వార్డ్ మెంబెర్ శ్రీనివాస్ గౌడ్,చౌదరి గూడా గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ధనరాజ్,తదితరులు పాల్గొన్నారు.




## నిర్లక్ష్యం మా..లెక...?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్3 (వాయిస్ టిడే) కామారెడ్డి జిల్లా లో నిర్లక్ష్యం మా..లెక...? ఎద్దైన కారణం ఉందా? విద్యుత్ శాఖ ఉద్యోగులు 30రోజులకు బిల్ తీయాలి. 30 రోజుల తరువాత 31 నుండి 40 రోజులవరకు బిల్లులు కొట్టి ఇస్తున్నారు.100 యూనిట్స్ స్లాబ్ వరకు యూనిట్ కి 3.60 రూపాయలు. (ఒక్కొక్క యూనిట్ కాస్ట్.). 2 రోజులు దాటితె దానివల్ల 2 రోజులలో 6 యూనిట్స్ తో కలిపి 106 యూనిట్స్ వొచ్చింది. అంటే అప్పుడు 101 యూనిట్స్ దాటితే పర్ యూనిట్ ధర 6.90 రూపాయలు. నేను ఇప్పుడు అనవసరంగా 6.90 రూపాయల లెక్క ప్రకారం కట్టాలి. అప్పుడు 101 ఐ 6.90౼ 690 కట్టవలసి వస్తుంది. 100 యూనిట్స్ కు 390/–, తేడా 690–390౼300 అదనం. ఇది నా ఒక్కడికి జరుగుతున్నది కాదు. ఎఈ,డిఈ,యస్ఈ, స్తాయిలో వొస్తున్న అదేశాలనుసరంగా బిల్లింగ్ ఇలా లేట్ గా తీసి అదనంగా డబ్బులు కట్టేలా చేస్తున్నారు. ఈ మోసం ప్రతి నెల జరుగుతుంది బిల్లులు కడుతున్నారు.



## బండి సంజయ్ కి స్వాగతం పలికి సన్మానించిన కోరుట్ల కార్యకర్తలు

జగిత్యాల జిల్లా బ్యూరో (అక్టోబర్ 03,23)వాయిస్ టుడే:నరేంద్ర మోదీ బహిరంగ సభ కు హాజరై నిజామాబాద్ నుండి కరీంనగర్ వెళ్తూ కోరుట్ల బిజేపి కార్యకర్తలు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ని కలిసినారు.కార్యకర్తలు బండి సంజయ్ కి స్వాగతం పలికి సన్మానించినారు.



### కేటీఆర్ ను విమర్శించే స్థాయి

# విజయ రమణారావుకు లేదు

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్3 (వాయిస్ టుడే) నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ పార్టీకి కంచు కోటలాంటి కార్యకర్తలు ఉన్నారని అందుకు నిదర్శనమే పెద్దపల్లి కేటీఆర్ సభ విజయవంతం అని బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత రమేష్ గౌడ్ మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు పారుపల్లి గుణపతి అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ సభ విజయవంతం కావడంతో మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు మతి భ్రమించిందని రోజురోజుకు బిఆర్ఎస్ కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక అర్థరహితపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు అభివృద్ధి అంటేనే పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అని నియోజకవర్గంలో గతంలో జరగని అభివృద్ధి కేవలం 9 సంవత్సరాల కాలంలోనే ఎమ్మెల్యే చేసి చూపించారని కేవలం ప్రెస్ మీట్లకు రాస్తారోకో లకు ధర్నాలకు పనికివచ్చే విజయ రమణారావు ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే సహించేది లేదని అన్నారు నియోజకవర్గం లో గతంలో ఇక్కడి ప్రజలు రెండు సార్లు చీకొట్టిన తన వైఖరిలో మార్పు రాలేదని ఎమ్మెల్యే పై అర్థరహితపు ఆరోపణలు చేస్తూ తిరుగుతున్నారని ఘాటుగా విమర్శించారు ప్రపంచ దేశాలు గర్వించే విధంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి పరిచి వేలాదిబంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న డైనమిక్ లీడర్ తారక రామారావు అని అలాంటి వ్యక్తిని విమర్శిస్తే ఊరుకునేది లేదని పేర్కొన్నారు గతంలో తాను అధికారంలో ఉన్నప్పుడు చేసింది ఏమి లేదని అరిగిపోయిన రికార్డు లాగా ఊరికే అబద్ధాలు చెబుతూ గ్రామాలలో తిరగడం తప్ప ప్రజలకు చేసింది శూన్యమన్నారు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం అభివృద్ధి జరిగిందో ప్రస్తుతం ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డి ఎంత అభివృద్ధి చేశారో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణంతోపాటు మండల కేంద్రానికి వచ్చే విధంగా ప్రతి గ్రామాలను కలుపుతూ తారు రోడ్ల నిర్మాణం చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు అభివృద్ధి అంటేనే ముందుగా గుర్తొచ్చేది దాసరి మనోహర్ రెడ్డి అని పేర్కొన్నారు రెండుసార్లు ప్రజలు చీకొట్టి ఇంటికి పంపిన సిగ్గు రాకుండా తిరిగి ప్రజల వద్దకు రావడం ఆయన అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు మూడోసారి ఇంట్లో కూర్చో పెట్టేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు వచ్చే ఎన్నికలలో తిరిగి పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ జండా ఎగురుతుందని దాసరి మనోహర్ రెడ్డికి 60 వేల పై మెజార్టీ వస్తుందని జోస్యం చెప్పారు అనంతరం నియోజకవర్గంలో నేటి నుండి ఎమ్మెల్యే యాత్ర కొనసాగుతుందని చిన్న కాలువల గ్రామంలో ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై చిన్న కాలువల నుండి గ్రామదర్శిని యాత్ర మొదలవుతుందని చిన్నబొంకూర్ మియాపూర్ సుద్దాల గ్రామాలలో కొనసాగుతుందని మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు కోట వీణ రాజమల్లారెడ్డి అనుబంధ సంఘాల అధ్యక్షులు క్యాదాసి చంద్రమౌళి దీకొండ భూమేష్ కుమార్ బోయిని రాజ మల్లయ్య సుర శ్యామ్ తిప్పారపు దయాకర్ శీలం శంకర్ మైలారం నారాయణ కల్వల లావణ్య గుర్రాల శ్రీనివాస్ అనుమల బాపూరావు పసిడ్ల సంపత్ రేవెల్లి తిరుపతి గొట్టం మహేష్ లతోపాటు పెద్ద సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



### పిర్జాదిగూడ కార్పొరేషన్‌లో

# మంత్రి పర్యటన

- బతుకమ్మ చీరలు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత
- వివిధ డివిజన్లలోని సిసి రోడ్లకు శంకుస్థాపన

పిర్జాదిగూడ, అక్టోబర్ 03 (వాయిస్ టుడే) : మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పిర్జాదిగూడకు చెందిన 25మంది లబ్ధిదారులకు మంత్రి చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం చే మహిళాలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది. మరియు తెలంగాణ ప్రభుత్వం తరుపున క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ లను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం పలు డివిజన్లలో దాదాపు 4కోట్ల 79లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులను (సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పార్క్)శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ గౌడ్, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు,నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో జిల్లా లక్ష్యం పూర్తి చేయాలి

### కలెక్టర్ ఎస్ వెంకట్రావు

కోదాడ, అక్టోబర్ 03 (వాయిస్ టుడే జిల్లా ప్రతినిధి) సూర్యాపేట జిల్లాకు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించిన ఆయిల్ పామ్ పంట సాగు లక్ష్యం నెరవేర్చేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టరేట్ ఎస్ వెంకట్రావు అన్నారు. మునగాల మండలం మాధవరం పతంజలి ఆయిల్ పామ్ నర్సరీలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో లో వ్యవసాయ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచేందుకు క్షేత్ర స్థాయి అధికారులు విశేషం గా కృషి చేయాలని అన్నారు.జిల్లాకు ఈ సంవత్సరం 10 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని లక్ష్యం ఉందని దానిని అధిగమించి జిల్లాను రాష్ట్ర లో ప్రధమ స్థానంలో ఉండేలా చూడాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు నిత్య ఆదాయం వస్తుందని ,తద్వారా రైతు నెల నెలా ఆదాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి సాధించ వచ్చు అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీ లు సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేలా క్షేత్ర స్థాయి లో బాగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి శ్రీధర్ గౌడ్ ,వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ ఏ డి ఏ లు వాసు ,సంధ్యారాణి , వేణుగోపాల్ ,జగ్గు నాయక్ , ఉద్యాన అధికారులు కె జగన్ ,స్రవంతి ,అనిత ,ఆయిల్ పామ్ ఏ జి ఎం పట్టాభి రామ్ రెడ్డి ,డి జి ఎం బి యాదగిరి ,మేనేజర్ హరీష్ సిబ్బంది శశి కుమార్ , సుధాకర్ బి,వెంకట్ ,రంగు ముత్యంరాజు , భద్రాచలం , సుధాకర్ రెడ్డి ,లక్ష్మినారాయణ ,తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 4 అక్టోబరు, 2023

## ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య యత్నం



వాయిస్ టుడే (నర్సంపేట): నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్ధిని భూక్య నిహారిక ఆత్మహత్య యత్నం. తోటి విద్యార్థులు వేధిస్తూ ఇబ్బందులకు గురిచేయడంతో మనస్థాపానికి గురై పాఠశాల భవనంపై నుండి దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు సమాచారం. విద్యార్ధిని నిహారిక పరిస్థితి విషమంగా ఉండడంతో హూటాహుటిన హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలింపు. విషయం బయటకు పొక్కకుండ దాచిన పాఠశాల యాజమాన్యం. గతంలో కూడ ఇదే ఆశ్రమ పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినులు అదృశ్యమై మృతదేహాలుగా కనిపించిన వైనం.

## శక్తి వంచన లేకుండా పనిచేద్దాం - విజయ బావుటా ఎగురవేద్దాం

### మాజీ ఏమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపు



నర్సంపేట (వాయిస్ టుడే): రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో గెలుపే లక్ష్యంగా బి.జె.పి జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముందుకు వెళుతున్నారు. అందులో లో భాగంగా పార్టీ ఎన్నికల కమిటీతో మంగళవారం నాడు అయన సమావేశమయ్యారు. భేటీ అనంతరం అయన మాట్లాడుతూ తనకు ప్రజల ఆశీర్వాదం ఉందని అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన తనను ప్రజలు తప్పక గెలిపిస్తారని నమ్మకం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈసారి ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తారన్న నమ్మకం తనకు ఉందన్నారు. పార్టీ ఎన్నికల కమిటీ ఈ రెండు నెలలు శక్తి వంచన లేకుండా ప్రయత్నం చేస్తే గెలుపు సాధ్యమని అన్నారు. బంగారు తెలంగాణ చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. కెసిఆర్ పాలనలో భంగపడిన ప్రజానీకం బిజెపి వైపు చూస్తోందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపితోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని చెప్పారు. అవినీతి మయమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అభివృద్ధి ఎజెండాగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ ఎన్నికల కమిటీ కష్టపడి పని చేసి, అధికార బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు కార్యక్రమం లో పార్టీ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ హయాంలోనే క్రీడలకు ప్రాధాన్యం : ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

భద్రాచలం, అక్టోబర్ 03 ( వాయిస్ టు డే ) సీఎం కేసీఆర్ హాయం లోనే క్రీడాలకు, క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత లభిస్తోందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. మణుగూరు లోని కిన్నెర కళ్యాణమండపం లో మంగళ వారం పినపాక నియోజకవర్గం పరిధి లోని గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు రేగా కాంతారావు క్రీడాకారులకు పలు రకాల క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతుంది అని అన్నారు. క్రీడాకారులు మంచిగా ఆడి జాతీయ స్థాయిలో విజయం సాధించడానికి దేశానికి మన తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ మంచి పేరు తేవాలని కోరారు. తనకు క్రీడలు అంటే ఇష్టం అని, క్రీడలకు క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్య ప్రదర్శించే అవకాశం కల్పించింది అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఒక స్టేడియం తో పాటు, రాష్ట్రంలో 24వేల గ్రామాలలో లక్ష్యంగా ఎంచుకొని 19వేల గ్రామాలలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ప్రభుత్వ నిర్మించింది అని ఆయన వివరించారు. గ్రామాలలో క్రీడా పోటీ నిర్వహణకు అనుకూలంగా స్పోర్ట్స్ సామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మణుగూరు జడ్పీటిసి పోశం నర్సిహరావు పాల్గొన్నారు.

## నిజాంబాద్ మాజీ ఎంపీని కలిసిన బారు వెంకన్న



సూర్యాపేట, అక్టోబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి.). నిజాంబాద్ మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కార్యదర్శి , మధు యాష్కీ కలిసిన, సూర్యాపేట జిల్లా,నడిగూడెం మండలం ,రామాపురం కు చెందిన, రేవంత్ రెడ్డి యువసేన నాయకుడు భారు వెంకన్న యాదవ్.ద

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె శిభిరం నుండి పోలీసు స్టేషన్ కు తరలించారు మంత్రి కేటీఆర్ మీటింగ్ లో నిరసన కార్యక్రమాలు చేస్తారని అనుమానం ముందస్తు అరెస్ట్ కు గురి అయ్యారు. అరెస్ట్ అయినా వారిలో విజయ లక్ష్మి,సుష్మ,వసంత,జల,సుజాత,లత తదితులున్నారు



# మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి అన్ని రకాలుగా సహాయం అందిస్తా

### ప్రభుత్వ చీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

### రూ.5.5 కోట్ల నిధుల మంజూరు

### ఈనెల ఆరవ తేదీన మంత్రి కేటీఆర్‌తో శంకుస్థాపన చేయిస్తానని వెల్లడి



హనుమకొండ (వాయిస్ టుడే): వరంగల్ జిల్లా మున్నూరు కాపు భవనంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సంఘంతోని ఈ స్థలంతోనే ఈ నిర్మాణం తోని అవినాభవ సంబంధం ఉన్నదని ప్రభుత్వ చీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు.40 ఏళ్ల నుంచి ఈ స్థలంతో, కుల సంఘ నాయకులతో సంబంధం ఉందని అన్నారు. మీ అందరి సహకారంతోని, మీ అందరి దీవెనలతోని, శాసనసభ్యుడిగా ఎంపికయ్యానని అన్నారు. మంచి స్ఫూర్తి తోని,సంఘాన్ని ముందుకు తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ గారు అన్నట్లు ప్లే బ్యాక్ టు సొసైటీ అన్నట్లుగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. కొంతమంది ముఖ్యులు భవనం కోసం నా దగ్గరకు వస్తే నా యొక్క పూర్తి సహకారాలు అందిస్తానని తెలిపి, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి రూ.5.5 కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ స్థలంలో రోడ్డు పోతుంది అన్నప్పుడు కూడా మాట్లాడి ప్లాన్ నుండి తొలగించి కుల సంఘ భవనం నకు సహకరించడం జరిగిందన్నారు. అన్ని విభాగాల అధికారులతో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కుల సంఘం నుండి డబ్బులు ఖర్చు చేయకూడదని నా సొంతగా ఇస్తానని తెలిపి ఇవ్వడం జరిగిందన్నారు.భవన నిర్మాణ అనుమతి కోసం అందరితో మాట్లాడి నిధులను తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ నెల ఆరో తారీఖున మంత్రి కేటీఆర్ వస్తున్నారని, అతనితోనే భవనిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిస్తారని తెలిపారు. సంఘంలో ఉన్నటువంటి వాళ్లకే ఈ కాంట్రాక్టు ఇస్తానని తెలిపారు. ఈ భవన నిర్మాణం అందరికీ ఉపయోగపడే విధంగా నిర్మించాలని సంఘ సభ్యులకు తెలిపారు.



## మంత్రి కే.టి.ఆర్.పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి మంత్రి పర్యటించు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన

వరంగల్ (వాయిస్ టుడే): రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కే.టి.ఆర్.నగర పర్యటన సందర్బంగా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి పర్యటించి ప్రారంబించు , శంకుస్థాపన చేసే ప్రాంతాల్లో కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ కేఎంసి హెలిప్యాడ్, లాండ్రోమార్ట్, సెకండ్ ట్రాన్సఫస్టేషన్, అలంకార్ జంక్షన్, హన్మకొండ బస్ స్టాండ్, డైట్ కళాశాల , ప్రగతి నగర్ లో గల ఎస్.టి.పి, ఖిల్లా వరంగల్ సభా స్థలి ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మంత్రి కే.టి.ఆర్. పర్యటన ప్రారంభం నుండి ముగిసే వరకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ముఖ్యంగా ఖిలా వరంగల్ లో జరిగే సంక్షేమ సభకు మంచినీటి సౌకర్యం, సీటింగ్, విద్యుత్ తదితర ఏర్పాట్లు చేయాలని అన్నారు. శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా తదితర విభాగాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని, అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.లు కృష్ణారావు, ప్రవీణ్ చంద్ర, సిపి వెంకన్న, సీ.ఎం.హెచ్.ఓ. డా.రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, హెచ్.ఓ రమేష్, డిసిపి ప్రకాష్ రెడ్డి డి.సీలు రవీందర్, కృష్ణారావు, ఈ.ఈ.లు రాజయ్య , శ్రీనివాస్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలు కాపాడుతున్నాం... మాకు ఉద్యోగ భద్రత కల్పించండి!

### ఆశా వర్కర్ల ర్యాలీ, ధర్నా!




భద్రాచలం, అక్టోబర్ 03 (వాయిస్ టుడే) అనేక రకాల జబ్బుల భారీ నుండి ప్రజల ప్రాణాలు కాపాడుతున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేసేరు. సీఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మంగళవారం భద్రాచలంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. సెప్టెంబర్ 25వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలందరూ ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు మర్లపాటి రేణుక అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి మాట్లాడారు. ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని విజ్ఞప్తి చేశారు. డెంగ్యూ మలేరియా విషజ్వరాలు విజృంభిస్తున్న సమయంలోను ఆశ వర్కర్లు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న కంటి వెలుగు లేప్రోసి సర్వే నివారణ తదితర అంశాలను విజయవంతంగా పూర్తి చేయడంలో ఆశా వర్కర్లు కీలకమైన పాత్ర పోషించారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసేంతవరకు సమ్మె యదావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు. సమ్మె పట్ల ప్రభుత్వం నిర్బంధాన్ని మానుకొని ఆశా వర్కర్ల యూనియన్ ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందుబాటులో లేని కారణంగా అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే ప్రతినిధి కి ఆశా వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం. బాల నర్సారెడ్డి, కే సత్య నాయకులు మురళి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకురాలు సాయం చంద్రకళ, శిరోమణి నర్సు భాగ్య, వెంకట నరసమ్మ, వరలక్ష్మి , సుశీల, హైమా తదితరులు పాల్గొన్నారు.

# మాపై ఎందుకు ఈ చిన్న చూపు

### - కేయూ టిఆర్ఎస్వి ఉమ్మడి వరంగల్ విద్యార్థి ఉద్యమ నేతల ఆవేదన

హనుమకొండ (వాయిస్ టుడే): కాకతీయ విశ్వవిద్యాలయంలో అప్పటి టి ఆర్ ఎస్ వి మరియు ఇప్పటి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బి ఆర్ ఎస్ వి ) నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అప్పటి ఉద్యమ నేత కెసిఆర్ పిలుపు నందుకొని ఉద్యమంలో క్రియశీలకంగా పోరాటం చేసి, రాష్ట్రాన్ని సాధించడంలో ముందున్నామన్నారు. ఉద్యమ సమయంలో అనేక కేసులు, లాఠీ దెబ్బలు, జైళ్ళకు వెళ్ళామని, కానీ వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో గత 9 సంవత్సరాలలో చట్ట సభల్లో గాని, నామినేటెడ్ పదవుల్లో గాని, పార్టీ పదవుల్లో గానీ,అభివృద్ధి సంక్షేమ పథకాల్లో కాని కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన మన నేతలకు సముచిత స్థానం కల్పించక పోగ, అనేక అవమానాలను ఎదుర్కొంటు న్నామన్నారు. కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్, జెడ్ పి టి సి,ఇతర జిల్లా స్థాయి పదవుల్లో కూడ ఈ ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అవకాశం కల్పించలేదని అన్నారు.ఉద్యమ సమయంలో 2009లో కేయూ వేదికగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోనే విధార్థి జేఏసీ ఏర్పాటు చేశామని, కెసిఆర్ ను ఆహ్వానించి, 50 వేల మందితో విద్యార్థి లోకాన్ని తరలించి, పెద్దఎత్తున సభ నిర్వహించి, ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన విద్యార్థి ఉద్యమ నేతలకు మొండిచేయి చూపించడం మీకు తగునా అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన నేతలకు పార్లమెంట్,అసెంబ్లీ, సీట్లతో పాటు 20 మందికి పైగ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్లు మరియు కమిషన్ చైర్మెన్ మరియు సభ్యుల పదవులను కట్టబెట్టారని,కనీసం కే యూ లో ఏ ఒక్కరికి పదవి ఇవ్వలేదని తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర అధిష్టానం మరియు ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కెసిఆర్ అమరణ నిరాహార దీక్ష కంటే ముందు 2009 నవంబర్ 23వ తేదీన 50 వేల మందితో ఏవిధంగానైతే సభ నిర్వహించామో అదే స్ఫూర్తితో 2023 నవంబర్ 23 వ తేదిన 50 వేల మందిలో విద్యార్థి యుద్ధబేరిని నిర్వహించి, మా కార్యచరణ ప్రకటిస్తామని అన్నారు.ఒక్కొక జిల్లాకు చెందిన విద్యార్థి ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇప్పించడంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఏమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరూ అప్పటి కేయూ విద్యార్థి ఉద్యమకారులు మరియు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేతలకు పదవులు ఇప్పించడంలో వందకు వంద శాతం విఫలమయ్యాలేని అన్నారు.ఇన్ని రోజులు ఏ ఎన్నిక వచ్చిన మీ మీ గెలుపులో భాగస్వామ్యం అయిన మమ్ములను మీరు విస్మరించడం సబబెన అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో విద్యార్థి ఉద్యమ నేతలు డా. పాలమాకుల కొమురయ్య,జోరిక రమేష్,కందుకూరి ప్రభాకర్, మాచర్ల శరత్ చంద్ర, జెట్టి రాజేందర్, మెడారపు సుధాకర్,పిల్లల నాగరాజు, అరూరి రంజిత్, కలకొండ అభిలాష్, దామెర్ రాజు, రాజ్ మనోజ్,ఆరుట్ల నగేష్ వేముల లక్ష్మణ్ గాడ్, గుర్రాల సుమన్ రెడ్డి, మోటె చిరంజీవి,సుధామల్ల విష్ణువర్ధన్, సాయిల్ల రాజు,నీల ఆశోక్, రమేష్ నాయక్, తిరుపతి,క్రాంతి కుమార్, నూటింకి సతీష్, ఏకు ప్రవీంగ్, పచ్చిమట్ల సురేష్, పున్నంచందర్, తదితరులు పాల్గున్నారు.



# మైనారిటీల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్





వరంగల్ : నాటి ప్రభుత్వాలు మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయనీ, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని మైనారిటీ కుట్టు మిషన్లు లబ్ధిదారులకు ఆయన అలంకర్ లోని జక్రియ ఫంక్షన్ లో మెషీన్లు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల కోసం షాదిముబరాక్, కుట్టుమిషన్ల పంపిణీ, మైనారిటీ రుణాలు, మైనార్టీ స్కూల్స్, మైనారిటీలకు ఓవర్సీస్ స్కాలర్షిప్, బక్రీద్ రంజాన్ సమయంలో మైనారిటీ కానుకలు, ఇఫ్తార్ విందు, ఇమామ్ లకు 5000 రూపాయలు ఇలా వందలాది సంక్షేమ కార్యక్రమాలు మైనారిటీల కోసం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో మైనార్టీ సంక్షేమానికి పెద్ద పీట వేశారని అన్నారు.

మత విద్వేషాలకు మత రాజకీయాలకు తెలంగాణలో చోటు లేదని, ఎన్నికల కోసం ఎన్నికలకు సమయంలో మైనారిటీల దగ్గరకు వచ్చే పార్టీలను దగ్గర రానివద్దని కోరారు. మైనారిటీల సంక్షేమానికి, భద్రతకి, అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రస్తుతం కెసిఆర్ తొఫ పథకం ద్వారా నియోజవర్గంలోని 300 మంది లబ్ధిదారులకు ఈ రోజు కుట్టు మిషన్లు అందచేసామని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్నత చదువు కోసం విదేశాలకు వెళ్లే 50 మంది విద్యార్థులకు ఇప్పటికే ఓవర్సీస్ స్కాలర్షిప్ అందించామని వివరించారు. విద్య వైద్యం ఉద్యోగాల విషయంలో మైనారిటీ ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం నుంచి అనుమతులు సైతం తీసుకొచ్చినట్లు తెలిపారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరో 50 మంది కుట్టు మిషన్లు అందిస్తామని అన్నారు. ఇప్పటికే మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇస్తున్నట్లు, వారికి రానున్న రోజుల్లో టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలను సైతం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. మైనార్టీల ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. నియోజవర్గంలోని దర్గాలో ఇప్పటికే గుసుల్ ఖానా నిర్మించామని, రానున్న రోజుల్లో ములుగు రోడ్ సమీపంలో 30 లక్షల నిధులతో మరో గుసుల్ ఖానా నిర్మించనున్నట్లు ప్రకటించారు. ప్రతి మైనారిటీ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, స్టేట్ కాది కార్పొరేషన్ చైర్మన్ మౌలని,మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, మైనారిటీ కమిషన్ మెంబర్ దర్శన్ సింగ్, కార్పొరేటర్లు, మైనారిటీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు..



## రోడ్లపై పారుతున్న మురుగునీరు... రోడ్ల పైననే చెత్తకుప్పలు....

**దోమల వలన విషజ్వరాలతో రోగాలపాలవుతున్న ప్రజలు...**

**ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రజాప్రతినిధులు....**

**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి..**

రంగారెడ్డి అక్టోబర్ 3 (వాయిస్ టుడే): చందానగర్ డివిజన్ కాలనీ ఇందిరా నగర్ మెయిన్ రోడ్ లో మురుగు నీరు రోడ్లపై పారుతుండడం,రోడ్డు పైననే చెత్తలు కుప్పలు వేయటం వారం రోజులుగా తీయకపోవడం వలన దోమలు,దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రజాప్రతినిధులు. స్థానికులు ఆరోపిస్తున్నారు, కార్యాలయానికి కూత వేటు దూరంలో,అటు పిజెఆర్ స్టేడియం,ఇటు వెంకటేశ్వర స్వామి ఆలయంనికి పోయే దారిలోనే పరిస్థితి ఇలా ఉంటే శేరిలింగంపల్లి నియోజకవర్గం అంతటా ఇదే పరిస్థితి దాపూరించిందని గమనిస్తున్నారు.దోమలతో దుర్గంధంతో విషజ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను పట్టించుకోరా అని ప్రశ్నింస్తున్నారు,సమస్యను వెంటనే పరిష్కరించాలని సంభదిత అధికారులకు సూచించడం జరిగింది




## కేసీఆర్ చిత్ర పటానికి వినతి

**ఇరువై ముడవ రోజుకు చేరుకున్న నిరవదిక సమ్మె**

**ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**

రాయికల్(వాయిస్ టుడే): అంగన్వాడీలను ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరవదిక సమ్మె ఇరువై మూడవ రోజు కు చేరుకుంది. సమ్మె శిభిరం రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్ర పటానికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరుకు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర తెలంగాణ మమ్మల్ని పట్టించుకోవడం లేదన్నారు మేము మీ తెలంగాణ ఆడబిడ్డ లం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు, హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాధ్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామని ప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లావణ్య, రమాదేవి, మిట్ట పెల్లి పద్మ, రాధ, రమ, ఉమాదేవి,, సుజాత, గోదావరి, బుజ్జమ్మ అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె ఆపేది లేదు

**ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు విజయ**



నిర్మల్ జిల్లా.అక్టోబర్.3(వాయిస్ టుడే): ముధోల్: ఆశావర్కర్లు డిమాండ్ చేస్తున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు తమ సమ్మె ఆపేదిలేదని మండల అధ్యక్షురాలు విజయ స్పష్టం చేశారు. సమ్మెలో భాగంగా మంగళవారం తానూర్, ముధోల్, లోకేశ్వరం, కుబీర్, కుంటాల మండలాలకు చెందిన ఆశావర్కర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందర నిరసన తెలిపి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ సురేష్ బాబుకు సమర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు విజయ మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని తమ పనికి తగిన వేతనాన్ని అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని విన్నవించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు తమ ఉద్యమాన్ని ఆపేది లేదని తెలిపారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో విధి నిర్వహణలో తమ తోటి ఉద్యోగులు ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారని పేర్కొన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం తమకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఆశా వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన జడ్పీటిసి



నిర్మల్ జిల్లా.అక్టోబర్.3(వాయిస్ టుడే): ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనులను జడ్పీటిసి సభ్యురాలు సరోజినీ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలో రూ. 2.5లక్షల అంచనా వ్యయంతో గ్రామపంచాయతీ ప్రత్యేక అభివృద్ధి నిధులతో బస్ షెల్టర్ పనులు అదేవిధంగా మండల ప్రత్యేక అభివృద్ధి నిధులతో రైతు వేదిక వరకు కాంపౌండ్ వాల్ పనులు రెండు లక్షల 50 వేలతో పాటు రైతు వేదికకు మరుగుదొడ్ల పనులు కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, ఎంపీడీవో సురేష్ బాబు, రైతు సమితి మండల అధ్యక్షుడు రామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య రవీందర్ రెడ్డి, సర్పంచ్ నర్సారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మౌలిక సదుపాయాల కల్పనకు కృషి: మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

కోదాడ ,అక్టోబర్3 (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ పట్టణంలోని స్థానిక 18వ వార్డులో నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి నిధులు 5 లక్షల రూపాయలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ కర్రి శివ,సుబ్బారావులతో కలిసి కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, కోళ్ల కోటిరెడ్డి గొల్లపల్లి సురేష్, గరినే శ్రీధర్,బూత్కూరి వెంకటరెడ్డి,కంబాల రంగా, కంబల ప్రసాద్,కనగాల నరసింహారావు,మట్టపల్లి నాగేశ్వరరావు, పాలూరి సత్యనారాయణ,మారుతి మాధవరావు, బాల్ రెడ్డి, బ్యాటరీ చారితదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడిల ముందస్తు అరెస్ట్

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని నిరవధిక సమ్మె చేస్తూ తమ డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న అంగన్వాడీ టీచర్లను ఆయా లను కేటీఆర్ రాక ను ఉద్యేశించి ముందస్తు అరెస్టు చేశారు, ఉమాదేవి, రజిత, సుమలత, సువర్ణ, వనిత అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**మండల విద్యాధికారి జి.మైసాజీ**



నిర్మల్ జిల్లా.అక్టోబర్.3(వాయిస్ టుడే): విద్యార్థులు క్రీడలతోనే మానసి ఉల్లాన్ని పెంపొందించుకోవచ్చని ముధోల్ మండల విద్యాధికారి జి. మైసాజి అన్నారు. మంగళవారం ముధోల్ మండలం అష్ట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అండర్-14 ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేసింది వెల్లడించారు అండర్-14 ఖోఖో పోటీలను నిర్వహిస్తూ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. క్రీడలతో విద్యార్థులు మానసిక- శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని వెల్లడించారు. విద్యార్థులు నువ్వా నేనా అనే రీతిలో పోటీ పడడం కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుకన్య రమేష్, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, తెలంగాణ ఖోఖో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, క్రీడల జిల్లా కార్యదర్శి రమణారావు, పేట సెక్రెటరీ కె.భోజన, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అన్నేలా మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు పత్తి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, బాసర మండల ప్రధాన కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి, విడిసి అధ్యక్షులు సాయ రెడ్డి, సభ్యులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.



## కురుమల శనార్థి శంఖారావం సభను జయప్రదం చేద్దాం

**కడారి అయిలన్న కురుమ జిల్లా ప్రధాన కార్యదర్శి**

కరీంనగర్, అక్టోబర్3: మంగళవారం రోజున గంగాధర మార్కెట్ కమిటి కార్యాలయం ఆవరణలో మండల కురుమ సంఘం అధ్యక్షులు దానె ఓదెలు అధ్యక్షతన జరిగిన చొప్పదండి నియోజకవర్గ స్థాయి సమావేశంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అయిలన్న కురుమ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుచూ త్వరలో ఏర్పాటు చేయబోవుచున్న కురుమల శనార్థి శంఖారావం సభ చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండల కేంద్రంలో విజయవంతానికి కృషి చేయాలని అన్నారు మన సంఘం సభ్యులంతా ఐక్యముగా ఏకమొత్తంగా ఎవరికి ఓట్లువేస్తే వారే చొప్పదండి యం ఎల్ ఎ అవుతారన్నారు. నియోజకవర్గములో యం ఎల్ ఎ గెలుపు ఓటములను కింది మీద చేసే సత్తా కురుమలకున్నదన్నారు. కురుమలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ముందుండాలన్నారు. హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కురుమల సత్తా ఏమిటో నిరూపించాలన్నారు ఐక్యపోరాటాలతో రాజకీయ పార్టీలకు కనువిప్పుకలిపించుదామన్నారు అనంతరం చొప్పదండి నియోజకవర్గం కన్వీనర్ గా ఒగ్గు మల్లేశం కురుమని మండలాల వారీగా ప్రతి మండలం నుండి ముగ్గురు సభ్యులను మొత్తం 18 మందిని ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు ఎనుగుల కనుకయ్య కురుమ, సంబు లక్ష్మిరాజం కురుమ, ఎనుగుల మల్లయ్య కురుమ, పంచాయితీ కమిటి జిల్లా అధ్యక్షులు కోరె గట్టయ్య కురుమ, ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఒగ్గరి రాజు కురుమ, జిల్లా గౌరవ అధ్యక్షులు బైరి రాజ్ కుమార్ కురుమ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల కనుకయ్య, కురుమ, ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈరల్ల విజయ్ కుమార్, ఏగుర్ల పోచయ్య కురుమ, జడ కమలాకర్ కురుమ, మొట్టె సతీష్ కురుమ, ఎల్లమ్మల కృష్ణంరాజు కురుమ, పోలె గట్టయ్య కురుమ. కడారి రాయుడు కురుమ, బైర బీరయ్య కురుమ, కడారి మల్లేశం కురుమ, ఏగుర్ల రాజు కురుమ, కమ్మల్ల రాజుమల్లు కురుమ, కడారి శ్రీనివాస్ కురుమ, ఈరు రాజు కురుమ, కడారి వీరమల్లు కురుమ, కడారి రాజు కురుమ తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మోకాళ్లపై కూర్చోని మధ్యాహ్నభోజనకార్మికుల నిరసన

రాయికల్(వాయిస్ టుడే): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సి ఐ టి యు) అధ్వర్యంలో నిరవదిక సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. తహసీల్దార్ కార్యాలయం ముందట సమ్మెకు కూర్చున్నారు సమ్మె శిభిరం లో మోకాళ్ళ పై కూర్చొని నిరసన తెలిపారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో వేతనం పెంచుతూ ప్రకటించిన జి.వో ఎంఎస్.నెం.? 8 ప్రకారం ఏరియర్స్ సహా చెల్లించాలని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల విడుదల చేసు. కోడి గుడ్డుకు అదనంగా బడ్జెట్ ఇవ్వాలని గ్యాస్ కు సబ్సిడీకి ఇస్తు, మెనూ ఛార్జీలు పెంచాలని అన్నారు. మరియు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలి. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పిస్తూ కాటన్ బట్టల యూనిఫామ్ ఇస్తు, సామాజిక భద్రత కల్పించి పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ. మరియు ఉద్యోగ భద్రత సౌకర్యం కల్పించాలని ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వద్దు. కనీస వేతనం రూ 26,000 ప్రమాద భీమా రు 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలి వెరి లక్ష్మి, లవుద్య నిలాబాయి, గుండ శంకరమ్మ, దొంతుల పద్మ,కల్లూరు రాధ, మ్యకల శారద, వాసాల కమల ఆత్రం గంగామణి పాల్గొన్నారు.

# కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను కేంద్ర మంత్రివర్గం నుండి భర్త రఫ్ చెయ్యాలి

## సంయుక్త కిసాన్ మోర్చా నేతల డిమాండ్



సూర్యాపేట: అక్టోబర్ 3 (వాయిస్ టుడే బ్యూరో). రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లక్కింపురి కేరి నిరసన తెలియజేస్తున్న వారిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిత్ర తన కాన్వాయ్ ద్వారా రైతాంగం పై ఉద్దేశపూర్వకంగా దాడి చేసి ఐదుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్న ఆశిష్ మిత్ర ను కఠినంగా శిక్షించి, ఈ ఘటనకు కారణమైన కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే ఎం ) జిల్లా కన్వీనర్లు మందారి డేవిడ్ కుమార్, దండ వెంకటరెడ్డి, దొడ్డ వెంకటయ్య,మట్టిపల్లి సైదులు,బుద్ధ సత్యనారాయణ,పేర్ల నాగయ్య, చామకూరి నరసయ్య, బొడ్డు శంకర్,నల్లెడ మాధవరెడ్డిలు డిమాండ్ చేశారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని కొత్త బస్టాండ్ దగ్గర అక్టోబర్ 3 బ్లాక్ డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లకీంపూర్ కేరి లో శాంతియుతంగా రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమం పై కేంద్రమంత్రి అజయ్ కుమార్ మిశ్రా తన కుమారుడు ఆశిష్ మిశ్రా కాన్వాయ్ ని రైతులపైకి ఉద్దేశపూర్వకంగా దూసుకెళ్లి దాడి చేయడంతో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు అక్కడికక్కడే మరణించడం తో పాటు అనేక మందికి గాయాలు కావడం జరిగిందన్నారు. ఈ దాడికి పాల్పడిన కేంద్ర మంత్రి ని మంత్రి మండలి నుండి వెంటనే భర్త రప్ చేయాలనిడిమాండ్ చేశారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి రాతపూర్వక హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ హామీలను అమలు కాలేదని విమర్శించారు. ఘటనకు పాల్పడిన మంత్రి ని భర్త రప్ చేయకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఇచ్చినప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలను రైతాంగం,కార్మిక వర్గం పూర్తిగా వ్యతిరేకించాలని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను, విద్యుత్తు కార్పోరేట్ కరణ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలనిడిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా రైతులను, కార్మికులను ఏకం చేసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు ములకలపల్లి రాములు, మురగుండ్ల లక్ష్మయ్య, పోలే బోయినకిరణ్, కొలిశెట్టి యాదగిరిరావు, బూర వెంకటేశ్వర్లు, కారింగుల వెంకన్న, నిమ్మల ప్రభాకర్,కొప్పుల రజిత, శ్యామల అశోక్, పోరండ్ల దశరథ, వీరబోయిన రవి, కునుకుంట్ల సైదులు,గుండాల సందీప్, సయ్యద్,నారాయణ వీరారెడ్డి,పులుసు సత్యం, నారా బోయిన వెంకట్, దండ శ్రీనివాస్ రెడ్డి,భారత్ పాల్గొన్నారు.



## మోకు దెబ్బ జనగర్జన సభకు తరలిన గౌడలు

నిర్మల్ జిల్లా.అక్టోబరు.3(వాయిస్ టుడే): నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్న మోకు దెబ్బ గౌడ జన గర్జన మూడవ రాష్ట్ర మహాసభలకు ముధోల్ మండల గౌడ సంఘం సభ్యులు తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనంలో గౌడ సంఘం సభ్యులు జన గర్జన మహాసభకు వెళ్లారు. మహాసభకు వెళ్ళిన వారిలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంజి గౌడ్, ముధోల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్, సాయిబాబాగౌడ్, తిరుపతి గౌడ్, కార్తీక్ గౌడ్, మండల గౌడ సోదరులు, తదితరులున్నారు.




## జాతీయస్థాయి హాకీలో విజయం సాధించిన విద్యార్థి హర్షిత్



నర్సాపూర్ శివ్వంపేట అక్టోబర్ 3 వాయిస్ టుడే : మండల పరిధి ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ మొదటి కుమారుడు కల్లూరి హర్షిత్ తూప్రాన్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ బాలుడికి చదువుతోపాటు చిన్ననాటి నుంచి ఆటలంటే అనేకమైన మక్కువ, ప్రేమ అందులో భాగంగానే సెలవులు వచ్చిన ప్రతి సందర్భంలో ఇంటి వద్ద, అలాగే ఆదివారం ఉదయం, సాయంత్రం సమయాలలో పాఠశాల గ్రౌండ్లో హాకీలో కఠోర శిక్షణ పొందేవాడు. ఈ విద్యార్థి యొక్క ఆట తీరును గమనించిన పాఠశాల ఫిజికల్ ఉపాధ్యాయుడు విద్యార్థి హర్షిత్ ఆట ఆడేందుకు ప్రోత్సహించాడు. మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి హర్షిత్ ఎన్నో విజయాలు అందుకున్నాడు. తన ఆట ప్రతిభతోనే ప్రత్యర్థి చెట్లను చిత్తుచేసి, తన జట్టుకు విజయం చేకూర్చేవాడు. విద్యార్థి హర్షిత్ ఇటీవల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఉమ్మడీగా హాకీజట్టుకు ఎంపికయ్యాడు. కల్లూరి హర్షిత్ రెండు రోజుల క్రితం ఒడిస్సా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి హాకీ జట్టులో పాల్గొని తన యొక్క అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. హెూరా హెూరీలో జరిగిన హాకీ పోటీలో తమిళనాడు జట్టుపై విజయం సాధించడం లో హర్షిత్ కీలక భూమిక పోషించి ప్రముఖుల చేతుల మీదుగా బహుమతి అందుకున్నాడు. గతంలో కల్లూరి హర్షిత్ రాష్ట్రస్థాయి జట్టు విజయానికి విశేషంగా చెమటోడ్చి జట్టును విజయతీరాలకు చేర్చాడు. రానున్న కాలంలో జాతీయ జట్టులో పాల్గొని, అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్న హర్షిత్ ను కె.హెచ్.ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, ఎదుల్లాపూర్ సర్పంచ్ కల్లూరి కీర్తన, గ్రామ, మండల ప్రజలు ఈ సందర్భంగా కల్లూరి హర్షత్ ను అభినందిస్తూ, వారి ఆశీర్వాదాలు తెలిపారు.




## అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో జరపాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (వాయిస్ టుడే): కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తక్షణమే ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, ఆనాటి నుండే ఎన్నికలలో అభ్యర్థుల వ్యయ నియంత్రణను మానిటరింగ్ చేయుటకు కమిటీ సమాయత్తం కావాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిచే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్, వీడియో సర్వైవల్ టీమ్, వీడియో వీవింగ్ టీములకు సంబంధించిన సహాయ వ్యయ పరిశిలకులను నియమించుటకు ఏర్పాటు చేసిన కమిటీలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలని, అందుకు తగిన విధంగా శిక్షణ, అవగాహన పొందాలని సూచించారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఎవరూ అతిక్రమించకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, సిపిఒ రాజారామ్, జిల్లా అడిట్ అధికారి కిషన్, డిపిఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. మైసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూరు జన గర్జన కార్యక్రమానికి తరలిన వచ్చిన కామారెడ్డి నియోజకవర్గ కార్యకర్తలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (వాయిస్ టుడే): పలు అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపన, ఇందూరు మహా గర్జన కార్యక్రమానికి బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని 97 గ్రామాలతో పాటు పట్టణంలోని 44 వార్డు ల నుండి సుమారు 6 వేల మంది తరలి వెళ్ళడం జరిగిందన్నారు. ఈ ర్యాలీ బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇన్చార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో అధికారంలో బీజేపీ లేకున్నా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని పసుపు బోర్డు ఏర్పాటు తో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఇంధూరు జన గర్జన సభ కి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడం ఆనందదాయకం అని అన్నారు. తెలంగాణలో కాషాయ జండా ఎగరటం ఖాయం అని ఓటమి భయంతో మంత్రి కేటీఆర్ తన స్థాయి మరిచి ప్రధాన మంత్రి ని విమర్శిస్తున్నారని తెలంగాణ ప్రజలే కల్వకుంట్ల కుటుంభానికి గుణపాఠం చెబుతారని అన్నారు.



## ఆశలకు మద్దతుగా మాజీ మంత్రి షబ్బీర్ అలీ

### – తెలంగాణ ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 (వాయిస్ టుడే): గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలని మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు మరియు తెలంగాణ ఈ పంచాయతీ ఆపరేటర్లు మద్దతు ప్రకటించారు. ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని, ప్రమాద బీమా, హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు. ఆశ కార్యకర్తలపై పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. ఆశ కార్యకర్తలకు కంటి వెలుగు, లెప్రసీ, మలేరియా, టీబీ సర్వేలలో అత్యుత్తమ పాత్ర పోషించారని అన్నారు అనేక సంవత్సరాలుగా తమ సమస్యలు పరిష్కరించాలని ఎన్నో రకాలుగా ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోక పోవడంలో ఆంత్యరమేమిటని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ సలహాలు. సూచనలు ఇస్తూ, కరోనా కాలంలో ఆశ కార్యకర్తల సేవలను గుర్తించిన డబ్ల్యూహెచ్ఓ హెల్త్ గ్లోబల్ లీడర్లు అవార్డులు అందించిన వారి సేవాగుణం ప్రభుత్వానికి గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలనీ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మీ సమస్యలు పొందుపరస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ న్యాయమైన డిమాండ్లన్నీ నెరవేరుస్తామన్నారు.

## గర్భిణీ మహిళకి రక్తదానం చేసిన యువకుడు

### జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివ కుమార్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 (వాయిస్ టుడే): సమాజం మొత్తం చెడ్డది కాదు సమాజంలో ఉన్నదంతా చెడుకాదు, మంచి మిగిలే ఉంది, మానవత్వం అలాగే ఉందని నిరూపిస్తున్నారు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి యువకులు. ప్రతి మనిషిలో సేవ స్ఫూర్తి నింపుతున్నారు వాళ్ళే కామారెడ్డి జిల్లా రక్తదాతలు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో రక్తహీనతతో చికిత్స పొందుతున్న వాణి(28) గర్భిణీ కి ఆపరేషన్ నిమిత్తమై తక్కువగా మందిలో ఉండే ఏ నెగెటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన కమ్మరి శ్రీకాంత్ (విశ్వబ్రాహ్మణ) సహకారంతో వారికి కావలసిన ఏ నెగెటివ్ (PRBC) రక్తం సకాలంలో అందచేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఒక్క ఫోన్ చేయగానే స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చినందుకు శ్రీకాంత్ చారిని జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ను అభినందించారు.

# సిఎంఆర్ బియ్యంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

## పౌరసరఫరాల మంత్రి కార్పోరేషన్ చైర్మన్ సొంత జిల్లాలో బియ్యం కుంభకోణం జరుగుతున్న పట్టించు కోకపోవడం దుర్మార్గం

## అక్రమ బియ్యం రవాణా దారులపై పిడి యాక్ట్ నమోదు చేయాలి: సిపిఐ




కరీంనగర్ అక్టోబర్ 03(వాయిస్ టుడే)తెలంగాణ ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మరా డయించేందుకు మిల్లర్లకు ఇస్తుండగా రైస్ మిల్లర్లు అందిన కాడికి దోచుకుంటూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి విమర్శించారు. అక్రమ బియ్యం రవాణాపై విచారణ చేయాలని, బియ్యం రవాణా దారులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయాలని కోరుతూ మంగళవారం రోజున సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నానిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కొందరు రైస్ మిల్లర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని బురిడీ కొట్టిస్తూ బియ్యాన్ని తమిళనాడుకు తరలిస్తున్నారని రైస్ మిల్ అసోసియేషన్ కి చెందిన కొంతమంది వ్యాపారులు ఈ యొక్క చీకటి దందాలు నడిపిస్తున్నారని దీన్ని నియంత్రించాల్సిన పౌరసరఫరాల అధికారులు సంబంధిత శాఖ మంత్రి గంగుల కమలాకర్, కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ మౌనంగా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని ఆయన ఆరోపించారు.

సొంత జిల్లాలోని అక్రమ బియ్యాన్ని నియంత్రించలేని స్థితిలో ఉన్నారంటే మిగతా జిల్లాల్లో ఈ దందా ఏ విధంగా సాగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. కోట్ల రూపాయల అవినీతి జరుగుతున్నఏ అధికారి కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే దీంట్లో పాత్రధారులు సూత్రధారులు అంతా కుమ్మక్కైనట్లు కనిపిస్తుంది అన్నారు. కరీంనగర్ నుండి రెండు రోజులకు ఒక బియ్యం రైలు వ్యాగిన్ తరలిపోతుందంటే ఎంత దోపిడీ జరుగుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన బియ్యాన్ని మరడయించి ఇవ్వాల్సిన మిల్లర్లుబియ్యాన్ని ఇవ్వకుండా అమ్ముకుంటూ ఈ స్థానంలో ప్రజలకు ఇచ్చే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే బియ్యాన్ని కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేసే దందాను కొనసాగించే వారని ఈ దందా చాలది అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని బోర్ల వేస్తూ సర్కారు ధాన్యాన్ని పక్క రాష్ట్రమైన తమిళనాడుకు తరలిస్తూ కోట్ల రూపాయలు కొ ల్ల కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు

కరీంనగర్ జిల్లాలో ఉన్న 170 రైస్ మిల్లలో కనీసం తనిఖీలు చేయడానికి కూడా అధికారులు ముందుకు రాకపోవడం చూస్తుంటే ఎంత దోపిడీకి అధికార యంత్రాంగం పాల్పడుతుందనేది అర్థమవుతుందన్నారు. దీనికి తోడు విచ్చలవిడిగా రూపాయి కిలో బియ్యాన్ని ఎక్కడపడితే అక్కడ దళారి వ్యవస్థను ఏర్పాటు చేసుకొని కొందరు రైస్ మిల్లు ఓనర్లు కొంతమంది వ్యక్తుల చేతుల్లో రూపాయి కిలో బియ్యం అక్రమ దారి పట్టిందని దీనిని అరికట్టాల్సినటువంటి పౌరసరఫరాల శాఖ అధికారులు సంబంధిత మంత్రి కార్పొరేషన్ చైర్మన్ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వీరి వైఖరి పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజల నుండి కొనుగోలు చేసిన బియ్యాన్ని మళ్లీ రీసైక్లింగ్ చేసి అదే ప్రభుత్వానికి అప్పగిస్తూ ప్రజాధనాన్ని కోట్ల రూపాయలు దిగమింగు తున్నారని ధ్వజమెత్తారు. గతంలో వీరిపై పీడియాక్ట్ పెడతామని చెప్పినటువంటి పోలీసులు మౌనంగా ఉన్నారని వెంటనే బియ్యం అక్రమార్కుల ఆట కట్టించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి హెచ్చరించారు.

ఈ ధర్నాకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, నలవాల సదానందం, కందిరవీందర్ రెడ్డి నగర కార్యవర్గ సభ్యులు కొట్టే అంజలి, నునావత్ శ్రీనివాస్, సిహెచ్ మురళి, ప్రీతం,రాము, మడుదుల కృష్ణ, బండి సంపత్, బండి అంజి కంకటి రాజు, కనవేని కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పథంలో సింగరేణి సంస్థ

**చైర్మన్ మరియు ఎండి ఎన్ శ్రీధర్**

**మార్చినాటికి 720 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యంగా ముందుకు పోవాలి**

**లక్ష్యాలు సాధిస్తే ఈ ఏడాది 40 వేల కోట్ల టర్నోవర్, రూ.3500 కోట్ల లాభాలు సుసాధ్యం**

**తొలి అర్ధ సంవత్సరంలో బొగ్గు రవాణాలో12 శాతం, ఉత్పత్తి లో 7శాతం,**

**ఓబీ తొలగింపులో 15 శాతం వృద్ధి**

**ఇకపై రోజుకు 2.1 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలి**

**రోజూ 14.65 లక్షల క్యూబిక్ మీటర్ల ఓర్డెన్ తొలగింపు లక్ష్యం**

**అన్ని ఏరియాల జీఎంలకు ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.శ్రీధర్ దిశా నిర్దేశం**




సింగరేణి భవన్, అక్టోబరు 3, 2023: దేశవ్యాప్తంగా బొగ్గుకు తీవ్రమైన డిమాండ్ ఏర్పడుతుందని, కనుక ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలిన ఆరు నెలల కాలంలో రోజుకు కనీసం 2.10 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి ,రవాణా జరపాలని, తద్వారా మార్చి నెల చివరికల్లా 720 లక్షల టన్నుల వార్షిక లక్ష్యాన్ని దాటాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్. శ్రీధర్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుండి ఆయన సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరునెలల కాలంలో వర్షాల వల్ల కొంత ఇబ్బంది కలిగినప్పటికీ , అన్ని రకాల అవరోధాలను అధిగమిస్తూ గత ఏడాదిపై బొగ్గు రవాణాలో 12 శాతం వృద్ధిని, బొగ్గు ఉత్పత్తిలో 7 శాతం వృద్ధిని, ఓవర్ బర్డెన్ తొలగింపులో దాదాపు 15 శాతం వృద్ధిని సాధించటం పై సంస్థ ఛైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్. శ్రీధర్ తన హర్షం ప్రకటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలి ఉన్న ఆరు నెలల కాలం ఎంతో కీలకమైంది. బొగ్గుకు తీవ్రమైన డిమాండ్ వస్తోంది. అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలు అనుమతులు, ఓబీ కాంట్రాక్టులు ఇప్పటికే సమకూర్చడం జరిగింది. ఇకపై వర్ష ప్రభావం కూడా ఉండే అవకాశం లేదు. కనుక రానున్న వారం రోజుల్లోగా ఓపెన్ కాస్ట్ క్వారీలలో ఇంకా నిలిచి ఉన్న నీటిని బయటకు తోడి పోసి, బొగ్గు ఉత్పత్తిని, ఓవర్ బర్డెన్ తొలగింపును ఇచ్చిన లక్ష్యాల మేర విధిగా సాధించాలని , దీనికోసం ఏరియా స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ముందుకు పోవాలి అని ఆయన జీఎం లను ఆదేశించారు.

అన్ని ఏరియాలు తమకు ఇచ్చిన లక్ష్యాలు సాధిస్తే ఈ ఏడాది నిర్దేశిత 720 లక్షల టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తి ,రవాణా చేసే అవకాశం ఉందన్నారు. తద్వారా రూ.40 వేల కోట్ల టర్నోవర్, సుమారు 3500 కోట్ల రూపాయల లాభాలు సాధించే అవకాశం ఉందన్నారు.

సింగరేణి ఉద్యోగులకు గతం లో ఎన్నడూ లేని విధంగా ఒకే దఫా రూ 1750 కోట్ల రూపాయల వేజ్ బోర్డు ఏరియర్సు చెల్లించామని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా 32 శాతం లాభాల బోనస్ మొత్తం రూ .711 కోట్ల రూపాయలను కూడా దసరా పండుగకు ముందే విడుదల చేయనున్నామనీ ప్రకటించారు. ఆ తర్వాత దీపావళి బోనస్ ను కూడా ఆ పండుగకు ముందే కార్మికుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కనుక కంపెనీపై విశ్వాసంతో, విధుల పట్ల అంకితభావంతో కార్మిక ,అధికార శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని, తద్వారా గత ఏడాది కన్నా మిన్నగా లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. తొలి అర్ధ సంవత్సరంలో లక్ష్యాలను దాటిన సింగరేణి ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నెల నుండి సెప్టెంబర్ మాసాంతానికి గల అర్ధ సంవత్సరంలో సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణాలో నిర్దేశిత లక్ష్యాలను సాధించింది ఈ అర్ధ సంవత్సరానికి బొగ్గు రవాణా లక్ష్యం 307 లక్షల టన్నులు కాగా సింగరేణి ఈ లక్ష్యాన్ని దాటి 330 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపి 7 శాతం వృద్ధిని నమోదు చేసింది. గత ఏడాది ఇదే కాలానికి సాధించిన బొగ్గు రవాణా (294 లక్షల టన్నులు)తో పోల్చి చూస్తే ఇది 12 శాతం అధికం. అలాగే ఈ ఏడాది తొలి అర్ధ సంవత్సర బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 314 లక్షల టన్నులను సాధించి నూరు శాతం లక్ష్యసాధన తో నిలిచింది. గత ఏడాది ఇదే కాలానికి సాధించిన బొగ్గు ఉత్పత్తి (292 లక్షల టన్నులు)తో పోల్చి చూస్తే 7.15 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. కాగా ఓవర్ బర్డెన్ తొలగింపులో గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి సాధించిన 171.30 లక్షల క్యూబిక్ మీటర్ల కన్న మిన్నగా ఈ ఏడాది తొలి అర్ధ సంవత్సరంలో 14.84 శాతం వృద్ధితో 196.72 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను సింగరేణి సంస్థ సాధించింది.

ఈ సమావేశంలో డైరెక్టర్లు శ్రీ ఎన్.బలరామ్ (పర్సనల్, ఫైనాన్స్), శ్రీ డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), శ్రీ ఎన్ వి కె శ్రీనివాస్ (ఆపరేషన్స్), శ్రీ జి వెంకటేశ్వర్ రెడ్డి (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), అడ్వైజర్ (ఫారెస్ట్రీ) శ్రీ సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) శ్రీ జి.ఆల్విన్, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) శ్రీ ఎం.సురేష్, జీఎం(సీపీపీ) శ్రీ జక్కం రమేష్, జీఎం(ఎంపీ) శ్రీ మల్లెల సుబ్బారావు, జీఎం(మార్కెటింగ్) శ్రీ జి.దేవేందర్, జీఎం(సీఎంసీ) శ్రీ మోహన్ రెడ్డి , కార్పొరేట్ కు చెందిన వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.



## జూనియర్ అసిస్టెంట్ -గ్రేడ్-2 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

భద్రాద్రి కొత్తగూడెం 3 (వాయిస్ టుడే): సింగరేణి సంస్థ నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ గ్రేడ్-2 రాత పరీక్షల్లో అర్హత సాధించిన 177 పోస్టుల భర్తీ కోసం ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయము నందు అర్హత సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలను నిర్వహించారు. ఈ సంధర్భముగా జనరల్ మేనేజరు (పర్సనల్) వెల్ఫేర్ %ఁ% ఆర్‌సి శ్రీ కె. బసవయ్య గారు మాట్లాడుతూ ఈ రోజు మరియు రేపు అనగా 04.10.2023 రెండు రోజుల అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన లో భాగముగా ఈ రోజు 85 మంది అభ్యర్డులకు గాను 75 మంది అభ్యర్డుల సర్టిఫికెట్లు పరిశీలించటం జరిగినది. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం అభ్యర్డులను సింగరేణి ప్రధాన ఆసుపత్రి మెడికల్ పరీక్షల కొరకు పంపి అనంతరం వారికి నియామక పత్రాలను అందజేస్తామని తెలిపారు. మిగిలిన అభ్యర్డులకు రేపు సర్టిఫికెట్ల పరిశీలన జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజరు (పర్సనల్) వెల్ఫేర్ %ఁ% ఆర్‌సి శ్రీ కె. బసవయ్య గారితో పాటు, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ సివిఎస్. మూర్తి, డివై.పిఎం లు నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, కే.శివ కుమార్, అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు ఎస్పీకి భాగ్యలక్ష్మి ఫిర్యాదు

**- నా పెనిమిటికీ, నాకు ప్రాణహాని ఉంది**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3 (వాయిస్ టుడే): నా భర్తను, నన్ను అకారణంగా తలపై బలమైన దెబ్బలు కొట్టడంతో సొమ్మసిల్లి పడ్డాడనీ భాగ్యలక్ష్మి తెలిపారు. కొద్దిలో ప్రాణాపాయం నుంచి ముప్పు తప్పిందని నాకు 18 కుట్లు పడ్డాయని, నా భర్తకు తీవ్రమైన గాయాలయ్యాయని, ఈ విధంగా మాపై దాడి చేయడం ఇక్కడి గ్రామస్తులు అందరూ చూశారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం సదాశివ నగర్ మండల కేంద్రానికి చెందిన కళ్లెం భాగ్యలక్ష్మి జిల్లా కలెక్టర్ కు ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సదాశివ నగర్ మండల కేంద్రానికి చెందిన వారిమని జూన్ నెలలో 8వ తేదీన ఉదయం నల్ల పైపు వద్ద జరిగిన ఘర్షణలో మా ఇంటి పక్కనే గల కళ్లెం స్వామి, కళ్లెం ప్రశాంత్, కళ్లెం సాయిలు, కళ్యాణ్ లక్ష్మీలు గొడవపడి నా భర్త మల్లయ్య తలపై, మాపై కర్రలతో దాడి చేయగా నా భర్త తలపై, నాపై తీవ్ర గాయాలై 18 కుట్లు పడ్డాయని, తృటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నామని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన, వారు ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, వారి వల్ల మాకు ప్రాణహాని ఉందని, జిల్లా అధికారులు స్పందించి మాకు ప్రాణ బిక్ష పెట్టాలని, తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా అధికారులైన కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేశామని వారు విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.



## గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 03 ( వాయిస్ టుడే): గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెలిపారు. బస్వాపూర్, ఇస్సన్నపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రతి గ్రామంలో మురికి కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందని, అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు రెండు పడకల గదులు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని, స్థలం ఉన్న వారికి మూడు లక్షలు గృహలక్ష్మి పథకం కింద అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, మండల వైస్ ఎంపీపీ యాదగిరి, ఆయా గ్రామాల సర్పంచులు, మంజుల మల్లారెడ్డి, గుడిసె రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజమౌళి, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రామచంద్రం, సిద్ధి రామేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్, సిద్ధిరాములు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు మల్లేశం, మహిళా విభాగం అధ్యక్షురాలు లక్ష్మీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు రంజిత్ వర్మ, రజక సంఘం అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు యాదగిరి, నాయకులు మల్లారెడ్డి, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.



## బిక్కనూరు జర్నలిస్టుల భూమి పూజ నిర్వహించిన ప్రభుత్వ విప్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 3 ( వాయిస్ టుడే): బిక్కనూర్ మండల కేంద్రంలో స్థానిక జర్నలిస్టులకు గతంలో కేటాయించిన ఇంటి స్థలాల నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని, ఇందులో భాగంగా మండల కేంద్రంకి చెందిన విలేకరులకు గతంలో ఇచ్చిన ఇంటి స్థలాలకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వైస్ చైర్మన్ పురం రాజమౌళి, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఉప సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ సరస్వతి సువర్ణ ప్రభాకర్, ఉప్పల బాబు, బండి చంద్రకళ రాములు, వైస్ ఎంపీపీ గుడిసె యాదగిరి, రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్‌లకు కృతజ్ఞతలు

**- స్థానిక తెలంగాణ చౌక్‌లో సంబరాలు**



కరీంనగర్ అక్టోబర్ 03(వాయిస్ టుడే)సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్ లకు కరీంనగర్ ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నగరం లోని స్థానిక తెలంగాణ చౌక్ లో ఎంసీకే కో ఆప్షన్ అంజాద్ అలీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజద్ అలీ మాట్లాడుతూ..కేసీఆర్ ఎప్పుడు చెప్తూ ఉండేవారు తెలంగాణ రాష్ట్రంలో గంగా జమున తహసీబ్ లాగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ కలిసి మెలిసి ఉంటున్నారని, దానికి నిదర్శనం కరీంనగర్ నియోజకవర్గం అని కొనియాడారు. మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ నియోజకవర్గంలో అన్ని కులాలను, అన్ని మతాలను కలుపుకొని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలలో తనకొంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మంత్రి గంగుల కమలాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కులాల వారీగా, మతాల వారీగా వారికి అందరికి అందే విధంగా చూస్తారు అని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ ఎప్పుడు కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం, కరీంనగర్ ప్రజల క్షేమం కోరే వ్యక్తి అని కొనియాడారు. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులా దగ్గరికి ముస్లింలు వెళ్లి ఈద్గా కోసం స్థలం అడిగినప్పుడు వారి ప్రభుత్వంలో లిటికేషన్ ఉన్న స్థలాన్ని ఈద్గా కోసం కేటాయించారు కానీ మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్ ముస్లిం ప్రజల కోసం ఎలాంటి లిటిగేషన్ లేని స్థలాన్ని కొత్తపల్లిలో ఈద్గా కోసం 8 ఎకరాల స్థలాన్ని కేటాయించడం సంతోషమని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎలక్షన్స్ లో కరీంనగర్ నియోజకవర్గం ముస్లిం ప్రజలు అందరూ మంత్రి గంగుల కమలాకర్ కి ఓటు వేసి గెలిపించుకుంటారని అన్నారు. సుధా డైరెక్టర్ షేక్ యూసుఫ్, బీఆర్ ఎస్వీ అధ్యక్షులు ఫహాద్, బీఆర్ ఎస్ఎంవై అధ్యక్షులు నవాజ్ హుస్సేన్, మీరు సౌఖత్ అలీ, మన్సూర్, సయ్యద్ మజీద్, మజీద్, బాబు జాని, సుప్రీం జావీద్, నయీమ్, జమీల్, జాకీర్ ములి సాబ్, అస్మత్ అలీబేగ్, కరీం, ఆసిఫ్, మున్నా షా ఖాన్, సోహెల్, సుఫియాన్, హాజీ, మజీద్, సలీం, రజి, ఆహేమద్, ఆఫ్రేజ్, గఫర్, మిరాజ్, సాహిల్, మోయుద్దిన్ ఆరిఫ్, అక్రమ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల యూనియన్ భవన సమావేశ మందిరం

**ప్రారంభించిన మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రం స్థానిక తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల యూనియన్ భవనం సమావేశ మందిరానికి న్యాయ దేవదాయ పర్యావరణ శాఖ మంత్రి అల్లుళ్ళ ఇంద్రకరణ్ రెడ్డి ప్రారంభించారు అనంతరం శాలువాతో గౌరవంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు వెలమల ప్రభాకర్ ఆధ్వర్యంలో భవ్య కార్యక్రమానికి ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులకు శాలువాతో సన్మానించారు భారీ సంఖ్యలో ఉద్యోగస్తులు నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేశారు అనంతరం మంత్రి అలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమావేశ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంతో శ్రమపడి విజయవంతం చేసినందుకు టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షులు వెలిమల్ల ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపి అభినందించారు. మంత్రి హల్లుల్ల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ సంఘ భవనం నిర్మాణం కొరకు 25 లక్షలు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు నాలుగవ తరగతి ఉద్యోగులకు ఐదు లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్ సంద అశోక్ శ్రీరామ్ శ్రీనివాస్ బి సురేందర్ ఏడి తుకారం పాల్గొన్నారు.

## కెసిఆర్ బతుకమ్మ పండగ సందర్భంగా ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు పంపిణీ రేపట్నుంచి ప్రారంభం

ముస్తాబాద్ అక్టోబర్ .03 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఎంపీపీ జనగామ శరత్ రావు ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే 80% చీరలు పంపిణీ కేంద్రాలకు చేరాయి.ఇప్పటికే జిల్లా కేంద్రాలకు చేరవేత 250 డిజైన్లలో 1.02 కోట్ల చీరలురూ.354 కోట్లతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో చీరల తయారీబతుకమ్మ చీరలను బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే 80% చీరలు పంపిణీ కేంద్రాలకు చేరాయి. ఈ ఏడాది రూ.354 కోట్ల వ్యయంతో చేనేత సంఘాల ఆధ్వర్యంలో 1.02 కోట్ల చీరలను సిద్ధంచేశారు. జరీతోపాటు వివిధ రంగుల కాంబినేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయంగా చీరలను తయారుచేయించారు. 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడబిడ్డలకు అందించారు. విశ్వవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రతీకగా నిలిచాయి. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు ఆడబిడ్డలందరూ కొత్త చీరలు ధరించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల ప్రాంతాల్లోని నేతన్నలతో వీటిని తయారు చేశారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 4 అక్టోబరు, 2023



# డీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి..

## -డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 03(వాయిస్ టుడే)అక్టోబర్ 15,16, 17వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే డీటీఎఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలకు ఉపాధ్యాయులు , విద్యార్థులు, విద్యారంగాభివృద్ధి కాంక్షించే విద్యాభిమానులు హాజరై విజయవంతం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి కోరారు. మంగళవారం కరీంనగర్ లోని స్థానిక ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల ఆవరణలో డీటీఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు యాంసాని ఉమారాణి అధ్యక్షతన డీటీఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ..రెండున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తి పరమైన సమస్యలపై, విద్యారంగ సమస్యలపై సరైన రీతిలో స్పందిస్తూ ఆ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్న డీటీఎఫ్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర స్థాయిలో విద్యా, వైజ్ఞానిక మహాసభలను మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహాసభల్లో ఉపాధ్యాయ, విద్యారంగ, వ్యవసాయ రంగం, ఇతర సామాజిక అంశాలపై పేరొందిన వక్తలచే ఉపన్యాసాలు ఉంటాయని తెలిపారు. ఈ మహాసభల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి మాట్లాడుతూ..డీటీఎఫ్ మహాసభలు సమాజానికి దిక్సూచిగా నిలుస్తాయని, సమాజహితం కోరే ప్రతి ఒక్కరు పాల్గొనవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు యాంసాని ఉమారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కౌన్సిలర్లు పి.నర్సయ్య, చకినాల దేవేందర్, బి.రమేష్, మండలాల ప్రధాన బాధ్యులు ఏ.సంపత్ రావు, ఎం.శ్రీనివాస్, రాం లింగారెడ్డి, జిల్లా కౌన్సిలర్లు పి.అరుణాదేవి, సత్యనారాయణ రెడ్డి, ఏ.నటరాజచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పరుగు పోటీలలో ఆర్విన్ ట్రీ విద్యార్థుల ప్రతిభ...



కరీంనగర్ అక్టోబర్ 03(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా స్థాయిలో నిర్వహించిన పరుగు పోటీలలో స్థానిక ఆర్విన్ ట్రీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 800 మీటర్ల పరుగు పందెం విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థి పి.కృష్ణ బంగారు పతకాన్ని, 2 కి.మీ పందెంలో రజక పతకాన్ని సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యాడని పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు తెలిపారు. ఈ పథకాలను పాఠశాలల చైర్మెన్ రమణరావు విద్యార్థికి అందించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ..విద్యార్థులలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# క్రీడలకు పుట్టినిల్లు సుల్తానాబాద్

## డివైఎస్ఓ ఏ సురేష్



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్3(వాయిస్ టుడే): సుల్తానాబాద్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్ది,ఎంతో మంది క్రీడా కారులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రోత్సహిస్తూ క్రీడలకు పుట్టినిల్లుగా సుల్తానాబాద్ మారిందని పెద్దపల్లి డివైఎస్ఓ ఏ సురేష్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమరోజు శ్రీనివాస్ ట్రాస్మా జిల్లా సెక్రెటరీ బుచ్చిరెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ఐపీఎస్ పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ అన్నారు. హెచ్ జి ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆరవై ఏడవ ఎస్ జి ఎఫ్ కబడ్డీ, కోకో పోటీలను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కరీంన గర్ జిల్లాలోనే క్రీడారంగంలో సుల్తానాబాద్ ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎన్నో రాష్ట్రస్థాయి పోటీలను సీనియర్ క్రీడాకారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించిన ఘనత సుల్తానా బాద్ కు దక్కిందన్నారు. పోటీల విజయవంతానికి సహక రిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో నాలుగు మండలాల నుంచి మూడు వందల యాభై మంది క్రీడాకారులు, యాభై మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు, వీరికి భోజన వసతులు కల్పించిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడాపతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులు ప్రతిజ్ఞ చేశారు.సాయంత్రం ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కే జి ఎఫ్ జోనల్ కన్వీనర్ సంధ్యారాణి, మండల కన్వీనర్ దాసరి రమేష్, అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు గెల్లు మధూకర్, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, శివ, ఇక్బాల్, సంపత్, క్రీడాకారులు పాల్గొన్నారు..

# సీసీ, బీటి రోడ్లన్ని తళతళలాడాలన్నదే నా ధ్యేయం

## -మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ అక్టోబర్ 03(వాయిస్ టుడే)కరీంనగర్ లోని రోడ్లన్ని సీసీ బీటిలతో తళతళలాడన్నదే తన ధ్యేయమని, నగరంలో గుంతలు లేని రోడ్లపై ప్రయాణం సాఫీగా సాగాలన్నదే తన అభిమతమని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం నగరంలోని 3వ డివిజన్ కిసాన్ నగర్ లో మంత్రి గంగుల కమలాకర్ పర్యటించారు. సీఎం హామీ నిధులు 133 కోట్లలో భాగంగా డివిజన్ లో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రయినేజీ పనులను ప్రారంభించారు. అనంతరం స్థానిక నాకా చౌరస్తా లో బీటీ రోడ్డు మరమ్మత్తు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సమైక్య పాలనలో అప్పటి పాలకులు కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు తీసుకురాకపోవడంతో ఇక్కడ అభివృద్ధి కుంటుపడిందని, దీంతో నగరంలోని రోడ్లన్ని గుంతలమయమై డ్రయినేజీలు దుర్గంధాన్ని వెదజల్లేవన్నారు. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో వందలాది కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి కరీంనగర్ ను గొప్ప నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే నగరంలో 240 కిలోమీటర్ల సీసీ బీటి రోడ్లను నిర్మించామని, మరో 147 కిలోమీటర్ల రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం 133 కోట్ల సీఎం హామి నిధులతో నగరంలోని ఏ డివిజన్ లో చూసిన అభివృద్ధి పనులు జరుగుతూ కనిపిస్తున్నాయని, మరో నెల రోజుల్లో ఈ పనులన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకే నగరంలోని ప్రధాన అంతర్గత రోడ్లను బీటి సీసీ లతో నిర్మిస్తున్నామన్నారు. సుమారు ఎనిమిదిన్నర కోట్లతో 8 కిలోమీటర్ల బీటి రోడ్డు పనులను మరమ్మత్తు చేయనున్నామని తెలిపారు. ఎన్నికల వేళ..మేము పోటీ చేస్తామంటూ ప్రతిపక్ష పార్టీల నుంచి పుస్తెలు కాజేసే వారు..భూములను కబ్జా చేసేవారు..30 కి పైగా జైలు కేసులున్న వారు ముందుకు వస్తున్నారన్నారు. అలాంటి వారిని నమ్మితే మన బతుకును అధోగతి పాలు చేస్తారు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల వేళలో తప్ప ఇతర సమయంలో కనిపించరని, వారిది అధికార యావేతప్ప..ప్రజాసేవపై శ్రద్ధ లేదన్నారు. అలాంటి నాయకులను నమ్మి అధికారం కట్టబెడితే వారు మన సంపదను దోచుకుని తెలంగాణను మళ్ళీ గుడ్డిదీపం చేసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరి వల్ల కరీంనగర్ అభివృద్ధి చెందింది, ఇంకా అభివృద్ధి చెందుతుందో ఆలోచించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం అక్కడే నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి గంగుల ఆవిష్కరించారు. బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే తెలంగాణను సాధించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. హైదరాబాద్ లో 120 అడుగుల అంబేద్కర్ విగ్రహం, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి ఆ మహానీయుని గౌరవించుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్ దన్నారు. గత పాలకులు కిసాన్ నగర్ ను చిన్న చూపు చూశారని, కిసాన్ నగర్ లో ఏరోడ్డు చూసినా గుంతల మయంగా తాగునీటికి ఇబ్బందులు పడ్డ రోజులు ఉండేవన్నారు. అభివృద్ధిలో వెనుకబడ్డ కిసాన్ నగర్ లో రోడ్లు నిర్మించాలని మనస్సు కాంగ్రెస్, బీజేపీ లకు రాలేదన్నారు. కానీ స్వయం పాలనలో కిసాన్ నగర్ రూపురేఖలు మార్చామని, టవర్ సర్కిల్ నుంచి కిసాన్ నగర్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు సుందరమైన రోడ్డును నిర్మించామన్నారు. ఎక్కడైనా రోడ్లు కావాలని అడిగిత 3 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కో ఆప్షన్ సభ్యుడుసాదుల్ పాప జన్మదిన సందర్భంగా చెట్ల మొక్కలు నాటుతున్న కార్యక్రమం



ముస్తాబాద్ అక్టోబర్ .03 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ఈరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు మీ దీవెనలు ఎల్లవేళలా నాపై ఉండాలని నాతోటి మిత్రులకు. బిఆర్ఎస్. కుటుంబ సభ్యులకు.మనస్ఫూర్తిగా భగవంతున్ని. కోరుకుంటూ మీ షాదుల్ పాప కో ఆప్షన్ సభ్యులు ముస్తాబాద్.

# అక్టోబర్ 4న సదరం స్లాట్ బుకింగ్

## డి.ఆర్.డి.ఓ. - వి. శ్రీధర్

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్ 3(వాయిస్ టుడే): దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం అక్టోబర్ 4న బుధవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్నవారు అక్టోబర్ 5 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ ల కొరకు, దృష్టి లోపం ఉన్నవారు అక్టోబర్ 12 నాటి స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు అక్టోబర్ 19వ తేదీ స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు అక్టోబర్ 26 నాటి స్లాట్ నమోదు కొరకు అక్టోబర్ 4న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే దాసరి గ్రామదర్శిని కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్3(వాయిస్ టుడే): నియోజవర్గాలలోని అన్ని మండలాలు గ్రామాల్లో మంగళవారం నుండి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గ్రామదర్శి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అభిమానులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చంద్రరావు ఎంపీపీ బాలాజీ రావు మండలంలోని చిన్నకల్వల చిన్న బొంకూర్ మియాపూర్ సుద్దాల గ్రామాలలో గ్రామదర్శిని కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు అభిమానులు యువత మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు మండల అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు పిలుపునిచ్చారు, అనంతరం మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకువెళ్లేందుకుగాను ఉదయం ఏడు గంటలకు చిన్నకల్వల గ్రామంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొంటారన్నారు మండలంలోని ప్రతి ఒక్కరు గ్రామదర్శిని లో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సునీత రమేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్ గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు రైతుబంధు మండల అధ్యక్షులు బోయిని రాజ మల్లయ్య వేయికండ్ల నరేందర్ మైలారం నారాయణ సూర శ్యామ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమలా దయాకర్ ఆరేపల్లి ఇలా రావు వహీద్ రఫీక్ కనవేన సతీష్ కోట రాజమల్లారెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో ఆర్థిక ఇబ్బందులతో యువతి ఉరివేసుకొని ఆత్మహత్య



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి అక్టోబర్ 3, సిద్దిపేట జిల్లా తొవ్వట మండలం ఎల్లారెడ్డిపేట లో కోడలు మల్లయ్య నరసవ్వ కూతురైన కోడలు శిరీష ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది వ్యవసాయం చేసుకుంటూ జీవించే ఈ కుటుంబానికి చెందిన భూమి మల్లన్న సాగర్ ప్రాజెక్టులో భూసేకరణలో భూమి పోవడంతో ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో శిరీష తండ్రి మద్యానికి బానిస అయ్యాడు పెళ్లి చేసే పరిస్థితి లేకపోవడంతో మనస్థాపానికి గురైన శిరీష ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకోనేది లేదు..

## హామీలను విస్మరించిన మంత్రి కేటీఆర్ నిర్మల్‌కు ఎందుకు వస్తున్నాడో ప్రజలకు తెలపాలి: డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ మున్సిపాలిటీ కొత్త మాస్టర్ ప్లాన్ అమలుపై కుప్పలు తిప్పలుగా అవాంతరాలు వచ్చినా దాన్ని నిలుపుదల చేస్తున్నట్టే చేసి, మళ్లీ మాస్టర్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ కోసం జీవో జారీ చేశారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు నిర్మల్ వస్తున్న సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించారు. కామారెడ్డి, జగిత్యాల మున్సిపాలిటీల పరిధిలో సైతం మాస్టర్ ప్లాన్ పై అభ్యంతరాలు వస్తే అక్కడ పూర్తిగా నిలుపుదల చేశారని ఇక్కడ మాత్రం నిలుపుదల చేసినట్లే చేసి మళ్లీ అమలుపరుస్తున్నారని మండిపడ్డారు. నిర్మల్ మున్సిపాలిటీలో 42 ఉద్యోగాలను మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ లు లక్షల రూపాయల డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఇప్పటికీ తిరిగి డబ్బులు చెల్లించలేదని మళ్లీ కొత్తగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ సైతం విడుదల చేయలేదని ఎద్దేవా చేశారు. కేటీఆర్ బుధవారం నిర్మల్ పర్యటనకు వస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల ధర్మసాగర్ చెరువును పరిశీలించి రావాలని చెరువు కట్ట ఉండగా మళ్లీ చెరువు మధ్యలో మరో కట్టను వేసి చెరువు స్థలాన్ని మంత్రి అనుచరులు కబ్జా చేశారని కేటీఆర్ ధర్మసాగర్ చెరువును చూసి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. కబ్జాల నుండి చెరువును కాపాడాలని డిమాండ్ చేశారు .రాహుల్ గాంధీని అసభ్య పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజసం అని కేటీఆర్ ను ప్రశ్నించారు. గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని మర్చిపోయారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేపట్టి దేశంలోని పౌరుల్లో చైతన్యం తెచ్చి భారతీయులందరూ ఒకటేనని చాటారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్యమంత్రిలా వ్యవహరించే కేటీఆర్ స్థానిక మంత్రులు వృద్ధులు కార అంటూ ప్రశ్నించారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న దళిత కులస్తుడైన రాజయ్యను అకారణంగా ఉప ముఖ్యమంత్రి పదవి నుండి భర్త రఫ్ చేశారని నిర్మల్ లో జరిగిన తప్పులకు బాధ్యత వహించి మున్సిపల్ శాఖ మంత్రి అయినటువంటి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు 27 ప్యాకేజ్ ప్రాణహిత చేవెళ్ల పనులు ప్రారంభించారని, అప్పటినుండి ఇప్పటివరకు ఎలాంటి పనులను కేసీఆర్ ప్రభుత్వం చేయలేదని అన్నారు. మంత్రి కేటీఆర్ కు నిర్మల్ లో పర్యటించే అర్హత లేదని అన్నారు.ఈ కార్యక్రమం లో సారంగపూర్ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ వాజీద్ అహ్మద్ సాదా సుదర్శన్ ,మామడ జెడ్పీటీసీ సోనియా సంతోష్ ,ఓడ్నాల. రాజేశ్వర్ నందేడపు చిన్ను, గాజుల రవి కుమార్ ,ప్రతాప్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

## ఫెడరల్ విధానానికి విఘాతం కలిగించే న్యూ ఎడ్యుకేషనల్ పాలసీని వ్యతిరేకిస్తున్నాం

# విద్యను ప్రైవేటీకరణ చేసే విధంగా న్యూ ఎడ్యుకేషనల్ పాలసీ

### టీఎస్ యుటిఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య



కోదాడ/ నడిగూడెం: అక్టోబర్3( వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెం మండలం కర్విరాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మచ్చా రామకృష్ణ సంస్మరణ సభ టీఎస్ యుటిఎఫ్ తరుపున 6లక్షల రూపాయల చెక్ పంపిణీ సభ లో టీఎస్ యుటిఎఫ్రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం కేంద్ర రాష్ట్ర సంబంధాలను దెబ్బ తీస్తూ సమాఖ్య విధానానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందని అందుకే నూతన విద్యావిధానాన్ని టీఎస్ యుటిఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ మచ్చ రామకృష్ణ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తి ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానాన్ని తెస్తున్నాయని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు షరతులతో అని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో నియామకాలను చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా కేవలం 5086 పోస్టులకు మాత్రమే ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు గడిచిన 10 ఏళ్ల కాలంలో ప్రభుత్వం ఒకసారి మాత్రమే డీఎస్సీ నిర్వహించి 8000 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి నాలుగు లక్షల మంది ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు ప్రైవేట్ పెన్షన్ సంస్కరణలతో పాత పెన్షన్ విధానం 2004 నుండి రద్దుచేసి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల హక్కు పెన్షన్ విధానాన్ని కాల రాస్తుందన్నారు. సిపిఎస్ రద్దు కోసం టీఎస్ యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు ప్రభుత్వ విధానాలతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు యుటిఎఫ్ ఐక్య ఉద్యమాలు చేస్తుందన్నారు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు హెల్త్ కార్డులు తెలంగాణ ఇంక్రిమెంట్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామన్నారు టీఎస్ యుటిఎఫ్ పోరాటంతోనే మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలయాయని చెప్పారు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం చారిత్రాత్మక అవసరంగా కుటుంబ సంక్షేమ అనేది పథకం ఒకరి కోసం అందరం అందరి కోసం ప్రతి ఒక్కరు అనే నినాదంతో మృతి చెందిన ఉపాధ్యాయుల కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు ఈ నిధి ద్వారా ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. సంక్షేమ నిధి ప్రారంభించిన అనతి కాలంలోనే 6000 మంది ఉపాధ్యాయులు సభ్యులుగా చేరారు అన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు ఆటంకం లేకుండా కొనసాగేందుకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తుంది అన్నారు. పదోన్నతులకు ఉన్న అడ్డంకులు ప్రభుత్వం తొలగించి ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మచ్చ రామకృష్ణ కుటుంబానికి కుటుంబ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయల చెక్కును అందజేశారు అనంతరం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ విద్యారంగా రక్షణకు చేస్తున్న కృషి అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహలో భాగంగా కరోనా సమయంలో తుఫాను వంటి విపత్తుల సమయంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేసిన సేవా కార్యక్రమాలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటాలను కుటుంబ సంక్షేమ నిధి అమలు చేస్తున్న తీరును ఉపాధ్యాయులకు వివరించారు మచ్చ రామకృష్ణ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. లక్ష్మీనారాయణ, నడిగూడెం టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు మోతిలాల్ ప్రధాన కార్యదర్శి బాబు,క్రాంతి కుమార్, మచ్చ రామకృష్ణ కుటుంబ సభ్యులు టీఎస్ యుటిఎఫ్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### 500 మందికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక చేయూత

ముస్తాబాద్ అక్టోబర్ .03 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో 500 మంది లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఆర్థిక చేయూత, 577 డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ, 1747 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేసిన మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మధ్యంతర భృతి 20% చెల్లించాలి బి సి టి ఏ డిమాండ్

**బిసి ఉపాధ్యాయ ఆధ్వర్యంలో**

ముస్తాబాద్ అక్టోబర్. 03 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీసీ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగజరుపబడినది ఇట్టి కార్యక్రమంలో బిసి ఉపాదాయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బండారి మల్లేశం రాష్ట్ర కౌన్సిలర్ బిసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ సిరిసిల్లలో మాట్లాడుతూ ప్రభుత్వం వేతన సవరణ కమిటీ ఏర్పాటు చేయడంహర్షించదగ్గవిషయమని 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు.

### అర్హులకే గృహలక్ష్మి పథకం అమలు చేయాలి

కూసుమంచి , అక్టోబర్ 3: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కూసుమంచి మండలం సమితి మండల కార్యదర్శి భూక్య నరసింహ అధ్యక్షతన సమావేశ జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయడం జరుగుతుందనీ , ఈ పథకాన్ని నిరుపేదలైన కుటుంబీకులను అర్హులుగా గుర్తించి అమలు చేయాలని అన్నారు.

## శాసనసభ ఎన్నికల నిర్వహణకు

# అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

**అదనపు కలెక్టర్ చంద్ర మోహన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిది అక్టోబర్ 3( వాయిస్ టుడె) రాబోయే శాసనసభ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తక్షణమే ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, ఆనాటి నుండే ఎన్నికలలో అభ్యర్థుల వ్యయ నియంత్రణను మానిటరింగ్ చేయుటకు కమిటీ సమాయత్తం కావాలన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిచే ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్,, సర్వైవల్ స్టాటిస్టికల్ టీమ్, వీడియో సర్వైవల్ టీమ్, వీడియో వీవింగ్ టీములకు సంబంధించిన సహాయ వ్యయ పరిశిలకులను నియమించుటకు ఏర్పాటు చేసిన కమిటీలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు సరైన శిక్షణ పొంది ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించడానికి కృషి చేయాలని, అందుకు తగిన విధంగా శిక్షణ, అవగాహన పొందాలని సూచించారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఎవరూ అతిక్రమించకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, సిపిఓ రాజారామ్, జిల్లా అడిట్ అధికారి కిషన్, డిపిఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. మైసూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లె సీమల సమగ్ర అభివృద్ధికి కృషి

**ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్3 (వాయిస్ టుడె) గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ గారు అన్నారు. మంగళవారం బాస్వాపుర్ గ్రామంలో 13 కోట్ల 56 లక్షల రూపాయలతో నిర్మించిన అభివృద్ధి పనులకు శంకు స్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. 3 కోట్ల 15 లక్షల రూపాయలతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్, 2కోట్ల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డు, 1 కోటి 35 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డు వెడల్పు, లైటింగ్ పనులు, 1 కోటి 14లక్షలతో నిర్మించిన ప్రభుత్వ పాటశాల అదనపు గదులతో పాటు దేవాలయాలు, వివిధ కుల సంఘాల, అంగన్ వాడి భవన నిర్మాణానికి భూమి పూజలు చేశారు.

# కర్ణాటకలో నిలబెట్టుకున్నాం... తెలంగాణలోనూ నిలబెట్టుకుంటాం!



**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం: ప్రజలకు ఏం కావాలో .... వాళ్లు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు... వారి ఆకాంక్షలకనుగుణంగానే హామీలిస్తాం... వాటిని అధికారంలోకి వచ్చాక చేసి చూపుతాం... కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం.... తెలంగాణలోనూ అధికారం వచ్చాక ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలోని సీతారామఫంక్షన్ హాల్లో జరిగిన మండల పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత మండల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అనేక హామీలిచ్చామని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టు కున్నామని తెలిపారు. ఇళ్లు లేని ఎంతోమంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారంటీలు ఇచ్చామని అధికారమొచ్చాక వాటిని అమలు చేసి చూపుతామని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పార్టీలోని ప్రతి నాయకుడికి, కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకో ఆరవై రోజులు కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే తమతో పాటు తమను నమ్ముకున్న ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని సూచించారు. సోనియమ్మ ప్రకటించిన ఆరుగ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు.



### మోదీ జన గర్జనకు తరలిన కార్యకర్తలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్3 వాయిస్ టుడే: పలు అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపన, మరియు ఇందూరు మహా గర్జన కార్యక్రమానికి బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంఛార్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని 97 గ్రామాలతో పాటు పట్టణంలోని 44 వార్డు ల నుండి అయిదు వెయ్యిల మంది తరలి వెళ్ళారు. ఈ ర్యాలీ బీజేపీ కామారెడ్డి అసెంబ్లీ ఇంచర్జి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో అధికారంలో బీజేపీ లేకున్నా కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని పసుపు బోర్డు ఏర్పాటు తో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులకు ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఇంధూరు జన గర్జన సభ కి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడం ఆనందదాయకం అని అన్నారు. తెలంగాణలో కాషాయ జండా ఎగరటం ఖాయం అని ఓటమి భయంతో మంత్రి కెటిఅర్ తన స్థాయి మరిచి ప్రధాన మంత్రి గవిమర్శిస్తున్నారని తెలంగాణ ప్రజలే కల్వకుంట్ల కుటుంభానికి గుణపాఠం చెబుతారని అన్నారు.

### ఆశ వర్కర్ల డిమాండ్ లు నెరవేర్చాలి

**తెలంగాణ ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్3 (వాయిస్ టుడె) గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆశ కార్యకర్తల డిమాండ్లు నెరవేర్చాలని మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు మరియు తెలంగాణ ఈ పంచాయతీ ఆపరేటర్లు మద్దతు ప్రకటించారు.ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేయాలని, ప్రమాద బీమా, హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు.ఆశ కార్యకర్తలపై పని ఒత్తిడిని తగ్గించాలన్నారు. ఆశ కార్యకర్తలకు కంటి వెలుగు, లెప్రసీ, మలేరియా, టీబీ సర్వేలలో అత్యుత్తమ పాత్ర పోషించారని అన్నారు అనేక సంవత్సరాలుగా తమ సమస్యలు పరిష్కరించాలని ఎన్నో రకాలుగా ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోకపోవడంలో ఆంత్యరమేమిటని ప్రశ్నించారు.గ్రామాల్లో ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ సలహాలు. సూచనలు ఇస్తూ, కరోనా కాలంలో ఆశ కార్యకర్తల సేవలను గుర్తించిన డబ్ల్యూహెచ్ఓ హెల్త్ గ్లోబల్ లీడర్ల అవార్డులు అందించిన వారి సేవాగుణం ప్రభుత్వానికి గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణం స్పందించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలనీ అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో మీ సమస్యలు పొందుపరస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ న్యాయమైన డిమాండ్లన్నీ నెరవేరుస్తామన్నారు.

### పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం

కామారెడ్డి జిల్లా అక్టోబర్ 3 (వాయిస్ టుడె) జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో29,097 ఎకరాల పత్తి సాగు చేయగా 20,368 మెట్రిక్ టన్నుల దిగుబడి రానున్నట్లు అధికారులు అంచనా వేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ.7020 ధర నిర్ణయించిందని అన్నారు. ఒకవేళ బహిరంగ మార్కెట్లో పత్తికి సరైన ధర లేకుంటే రైతులకు కొనుగోలు కేంద్రాల అవసరం ఉంటుందని పేర్కొన్నారు. సీసీఐ ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ పంటలను విక్రయించుకోవడం ద్వారా లబ్ధి పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం రైతు బ్యాంకు ఖాతాలకు ఆధార్ కార్డు,ఫోన్ నెంబర్ అనుసంధానం చేయాలని నిబంధన పెట్టారని అన్నారు.

### ఆశా వర్కర్ల సమ్మెకు బి. యస్.పి సంఘీభావం



ఖమ్మం రూరల్: ఖమ్మం రూరల్ మండలం పెద్దతండ గ్రామపంచాయతీ పరిధి నందు ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెకు సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ... కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో గ్రామాలలో ప్రజలకు ధైర్యసహసాలతో సేవలు అందించిన ఘనత ఆశ వర్కర్లకు చెందుతుందన్నారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వ వేతనం కింద 18500 రూపాయలు చెల్లించాలి, ప్రభుత్వ ఆరోగ్య బీమా కల్పించాలి,టిఎ.డిఎ చెల్లించాలి.ప్రభుత్వ పథకాలలో వారికి తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు చేసిన సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు అన్ని జిల్లాలలో సంఘీభావం తెలుపడం జరుగుతుందన్నారు.భవిష్యత్తులో ఆశా వర్కర్స్ చేసే కార్యక్రమాలకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష కార్యక్రమాల్లో కూడా పాల్గొంటామని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఖమ్మం రూరల్ మండల ఇంచార్జ్ బచ్చలకూరి బాలరాజు, వీరస్వామి,శేషి తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 4 అక్టోబరు, 2023



# గుంటూరు కారం ఎందుకు చేయలేదంటే..?

మహేశ్‌బాబు కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపుదిద్దుకొంటున్న చిత్రం 'గుంటూరు కారం'. ఇందులో తొలుత హీరోయిన్‌గా పూజా హెగ్డేని ఎంచుకొన్నారు. కానీ ఆ తరవాత ఆమె తప్పుకొంది. ఆ స్థానంలో మీనాక్షి చౌదరి వచ్చింది. చిత్రబృందంతో తలెత్తిన అభిప్రాయ బేధాల వల్లే పూజా ఈ సినిమా వదులుకోవాల్సివచ్చిందని వార్తలొచ్చాయి. అయితే వీటిపై 'గుంటూరు కారం' నిర్మాత నాగవంశీ స్పందించారు. కేవలం కాల్షీట్లు సర్దుబాటు చేయలేకపోవడం వల్లే, పూజా ఈ సినిమా వదులుకోవాల్సివచ్చిందని, అంతకు మించిన కారణాలు లేవంటూ స్పష్టం చేశారు. "గుంటూరు కారం చిత్రాన్ని మేం సంక్రాంతికి విడుదల చేయాలనుకొన్నాం. అందుకే ఎలాంటి కంగారు లేకుండా నెమ్మదిగా చిత్రీకరణ చేస్తున్నాం. అదే సమయంలో పూజాకి బాలీవుడ్ నుంచి ఆఫర్ వచ్చింది. ఆ సినిమా కోసమే.. 'గుంటూరు కారం' వదులుకోవాల్సివచ్చింద"ంటూ క్లారిటీ ఇచ్చారు.



# ప్రేక్షకులు టెన్షన్స్ మరచిపోతారు

'ఈ సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లుంటాయి. నేను మూడు పాత్రల్లో కనిపిస్తా. కథలో కొత్తదనంతో పాటు వినోదం కూడా మరో స్థాయిలో ఉంటుంది. ఈ సినిమా చూస్తూ ప్రేక్షకులు టెన్షన్స్ అన్నింటిని మరచిపోతారు' అన్నారు సుధీర్‌బాబు. ఆయన కథానాయకుడిగా హర్షవర్ధన్ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'మామా మశ్చీంద్ర. సునీల్ నారంగ్, పూస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు.

ఈ నెల 6న విడుదలకానుంది. సోమవారం ప్రీరిలీజ్ వేడుకకు నిర్వహించారు. దర్శకుడు మాట్లాడుతూ 'అమ్మకు సంబంధించిన కథ ఇది. హృదయాన్ని కదిలించే ఎమోషన్స్ ఉంటాయి' అన్నారు. మూడు గెటప్స్‌లో హీరో సుధీర్ నటన ప్రత్యేకాకర్షణగా నిలుస్తుందని నిర్మాతలు తెలిపారు. హర్షవర్ధన్ కామెడీ టైమింగ్ బాగుంటుందని, ఈ సినిమా ద్వారా అతను దర్శకుడిగా పేరు తెచ్చుకుంటాడని ముఖ్య అతిథిగా విచ్చేసిన శేఖర్ కమ్ముల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరోలు విశ్వక్‌సేన్, శ్రీవిష్ణు, శర్వానంద్ పాల్గొన్నారు.

# కొత్త స్నేహితుడు



తీరిక సమయంలో పెంపుడు జంతువులతో గడపడంలో ఎనలేని ఆనందాన్ని పొందుతుంటారు రామ్‌చరణ్. కుక్కపిల్లలు, రామచిలుకలు, మేలుజాతి గుర్రాలు ఆయన దగ్గర ఉన్నాయి. తాజాగా రామ్‌చరణ్ 'బ్లేజ్' అనే మరో గుర్రాన్ని కొన్నారు. 'నా కొత్త స్నేహితుడు... బ్లేజ్' అంటూ ఆ గుర్రంతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు.

# ఓ గాజు బొమ్మ.. మురిపాల కొమ్మ



నాని కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'హాయ్ నాన్న'. మృణాల్ ఠాకూర్ కథానాయిక. బేబీ కియారా కీలక పాత్రధారి. శౌర్యువ్ దర్శకత్వం వహించారు. మోహన్ చెరుకూరి, విజయేందర్ రెడ్డి నిర్మాతలు. ఈనెల 6న 'గాజు బొమ్మ' అనే పాటని విడుదల చేస్తున్నారు. తండ్రీ కూతుర్ల అనుబంధం నేపథ్యంలో సాగే పాట ఇది. "హేషమ్ అబ్దుల్ వాహబ్ చక్కటి స్వరాలు అందించారు. తొలి పాటకు మంచి స్పందన వచ్చింది. 'గాజుబొమ్మ' పాట కూడా ఆకట్టుకొంటుంది. 'హాయ్ నాన్న' కథకి సోల్ లాంటి పాట ఇది. డిసెంబరు 21న పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నామ"ని నిర్మాతలు తెలిపారు.



# చట్టం, న్యాయం అతడే!

ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో 'గేమ్ ఛేంజర్' ఒకటి. శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్న ఈ చిత్రం విడుదల ఆలస్యమవుతుండటంతో మెగా అభిమానులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. అయితే.. వాళ్ల ఆవేశం చల్లబడేలా ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగు చూశాయి.

ఇందులో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. చరణ్ ఐపీఎస్ అధికారిగా, ఐఏఎస్ అధికారిగా రెండు బాధ్యతల్లో కనిపిస్తారట. ఒకే సినిమాలో హీరో పోలీస్‌గా, కలెక్టర్‌గా కనిపించడం ఇప్పటివరకూ ఇండియన్ సినిమా హిస్టరీలో జరగలేదని చెప్పొచ్చు. ఇంకా అభిమానుల ఊహకందని ఎన్నో విశేషాలతో దర్శకుడు శంకర్ 'గేమ్‌ఛేంజర్' సినిమాను రూపొందిస్తున్నారని తెలిసింది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'తలైవా 170'లో రానా

'జైలర్' చిత్రంతో అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు అగ్ర హీరో రజనీకాంత్. ఆయన తదుపరి చిత్రానికి 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వం వహించబోతున్న విషయం తెలిసిందే. రజనీకాంత్ నటిస్తున్న 170వ చిత్రమిది కావడం విశేషం. ఈ సినిమాలో తెలుగు యువ హీరోలు నాని లేదా శర్వానంద్ భాగం కాబోతున్నారని కొద్ది రోజుల క్రితం వార్తలొచ్చాయి.ఆ తర్వాత రానా పేరు కూడా వినిపించింది. తాజాగా ఈ సినిమాలో రానా నటించబోతున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఆయన రాకతో 'తలైవా 170' చిత్రం మరింత ఆసక్తికరంగా మారిందంటూ ట్వీట్ చేసింది. ఈ సినిమాలో బిగ్ బి అమితాబ్ బచ్చన్ కూడా నటించనున్నారు. దాదాపు 32 ఏళ్ల విరామం తర్వాత అమితాబ్ బచ్చన్, రజనీకాంత్ కలిసి నటిస్తుండటం విశేషం. ఈ సినిమాలో మంజూ వారియర్, రితికాసింగ్, దుషారా విజయన్ కథానాయికలుగా ఖరారయ్యారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్నది.





# టైగర్ లాంటి ట్రైలర్

'స్టువర్ట్‌పురం నాగేశ్వరరావు కథ అతని అరెస్టతో ముగిసింది. టైగర్ నాగేశ్వరరావు కథ అక్కడి నుంచే మొదలవుతుంది' అనే డైలాగ్‌తో మొదలైన 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రం ట్రైలర్ ఆద్యంతం అలరించింది. గజదొంగ టైగర్ నాగేశ్వరరావు జీవితం ఆధారంగా రవితేజ హీరోగా వంశీ దర్శకత్వంలో అభిషేక్ అగర్వాల్ నిర్మించారు. మంగళవారం ముంబైలో 'టైగర్ నాగేశ్వరరావు' ట్రైలర్‌ను విడుదల చేశారు. నాగేశ్వరరావు జీవితంలోని కీలక ఘట్టాలతో సాగిన ట్రైలర్‌లో మాస్ రోల్‌లో రవితేజ నటన ఆకట్టుకుంది. ట్రైలర్ విడుదల సందర్భంగా రవితేజ మాట్లాడుతూ "టైగర్ నాగేశ్వరరావు' చిత్రంతో హిందీ చిత్రపరిశ్రమలోకి అడుగుపెడుతున్నందుకు ఆనందంగా ఉంది. నా పాత్రకు హిందీలోనూ నేనే డబ్బింగ్ చెప్పాను. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది' అని రవితేజ అన్నారు. చాలా మంచి టీమ్‌తో కలసి పనిచేశాను, వంశీ చాలా కష్టపడ్డాడు అని అనుపమ్‌ఖేర్ చెప్పారు. రవితేజ, అభిషేక్ వల్లే సినిమా గ్రాండ్‌గా వచ్చిందని వంశీ అన్నారు. కథ విన్నవెంటనే ఈ సినిమాలో నటించాలనిపించిందని రేణూదేశాయ్ తెలిపారు.